


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 269 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 17 జూన్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-



# మరో ముంబైగా విశాఖ నగరం

- కార్యకర్తలూ.. కాలర్ ఎగరేసుకుని చెప్పండి
- ఏడాదిలో ఎంతో చేశాం.. ఇక పైనా మరెంతో చేస్తాం
- ఇకపై కార్యకర్త అలగడు పార్టీ ఓడిపోదు
- 8 జిల్లాలతో విశాఖ ఎకనమిక్ కారిడార్

## ఉమ్మడి విశాఖ జిల్లా కార్యకర్తల సమీక్షా సమావేశంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు



**విశాఖపట్టణం, విశ్వం వాయిస్ న్యూస్ ప్రతినిధి:**

ఏడాదిగా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను కాలర్ ఎగరేసుకుని చెప్పాలని చంద్రబాబు అన్నారు. విశాఖ పర్యటనకు వచ్చిన చంద్రబాబు.. ఉమ్మడి జిల్లా టీడీపీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ.."ఏడాదిలో 750 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి. ఏ రాష్ట్రంలోనూ చేయనంత సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం ఏపీలో చేస్తోంది. మా ప్రభుత్వం చేసిన మంచిపనులు ఇవీ అని కాలరు ఎగరేసి చెప్పండి. ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పని చేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అని ప్రజల వద్దకు వెళ్లి చెప్పారు. ప్రజలకు కార్యకర్తలు ఇచ్చిన మాటను నిలబెడతా. కార్యకర్తల గౌరవం పెంచేలా పని చేస్తా. వచ్చే జన్మలోనూ టీడీపీ కుటుంబంలోనే పుట్టాలని కోరుకుంటున్నా. కార్యకర్తలది నాది రాజకీయ బంధం కాదు కుటుంబ అనుబంధం. సరిగ్గా ప్రణాళిక చేసుకుంటే టీడీపీని ఎవ్వరూ ఏం చేయలేరు. అధికారంలో ఉన్నప్పుడు పార్టీకి తక్కువ సమయం కేటాయించినపుడు కార్యకర్తలు అలిగారు. టీడీపీ కార్యకర్తలు అలిగి ఇంట్లో కూర్చుంటారు కానీ వేరే పార్టీకి ఓటేయరు. కార్యకర్తలు అలిగినప్పుడు పార్టీ ఓడిపోయింది. ఇకపై కార్యకర్తలు అలిగే పరిస్థితి రానివ్వను. టీడీపీ ఓడిపోయే - మిగతా3లో

# మాపై నమ్మకంతో ఎన్డీయేను ప్రజలు మూడుసార్లు గెలిపించారు



- "2047 నాటికి మనం 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలి
- ప్రధాని మోదీ ఏ పథకం చేపట్టినా పేదలను కేంద్ర బిందువుగా చేసుకుని కార్యక్రమాలు చేపడతారు
- గతంలో కేవలం ఏడు కోట్ల మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండేవారు.
- భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

**రాజమహేంద్రవరం**

ప్రజలు తమపై నమ్మకంతో కేంద్రంలో మూడుసార్లు ఎన్డీయే కూటమిని గెలిపించారని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ప్రభుత్వ సుపరిపాలన, పేదల సంక్షేమంపై రాజమహేంద్రవరంలో ఆమె సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "2047 నాటికి మనం 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలి. ప్రధాని మోదీ ఏ పథకం చేపట్టినా పేదలను కేంద్ర బిందువుగా చేసుకుని కార్యక్రమాలు చేపడతారు. గతంలో కేవలం ఏడు కోట్ల - మిగతా3లో



## ఆ వంతెన ప్రమాదకరమని ముందే హెచ్చరించాం

- సీఎం దేవేంద్ర ఫడణవీస్
- దీని తీవ్రత గురించి తెలియక పర్యటకులు దానిపైకి వెళ్లి ఉంటారు
- తుప్పు పట్టిన వంతెన బరువు ఆపలేక కూలిపోయింది
- అయితే.. కొత్త బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.

# పోలీసులతో మమల్ని అణచలేరు

- మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు.
- ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడాన్ని కోర్టు తప్పు పట్టింది
- కేవలం చంద్రబాబుకు అనుకూలంగా వార్తలు రావటం లేదు అని కొమ్మినేని శ్రీనివాసరావు పై లక్ష్యకట్టి అరెస్ట్ చేశారు
- రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత కేవలం మైక్ ముందే హోం మంత్రి



**గుంటూరు**

వైఎస్సార్‌సీపీ శ్రేణులను పోలీసులతో అణచలేరని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు. సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు జైలు నుంచి విడుదలైన తర్వాత అంబటి రాంబాబు మాట్లాడారు. 'సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు గారు బెయిల్ పై విడుదల కావడం - మిగతా3లో



# రెండు విడతల్లో కుల-జనగణన

- ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం జనగణనపై గెజిట్ విడుదల
- జమ్ముకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్, లదఖ్‌లో.. 2026 అక్టోబర్ 1 నాటికి కుల జనగణన ముగియనుంది.
- మిగతా రాష్ట్రాల్లో 2027మార్చి 1నాటికి జనగణన పూర్తి
- 15 ఏళ్ల తర్వాత దేశంలో జన గణన
- పౌరులు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వీయ గణనను కూడా ఎంచుకోవచ్చు

# యోగా నిర్వహణలో కొత్త రికార్డ్

- పదేళ్ల తర్వాత ఏపీలో అతిపెద్ద యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నాం
- సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలి
- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లోకి యోగా కార్యక్రమం ఎక్కేలా ఏర్పాట్లు చేస్తున్నాం
- ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకున్నాం



**విశాఖపట్నం**

నగరంలో నిర్వహించే యోగా కార్యక్రమంతో సరికొత్త రికార్డ్ సృష్టించబోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పదేళ్ల తర్వాత ఏపీలో అతిపెద్ద యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. సోమవారం విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఈనెల 21న యోగా డే సందర్భంగా బీచ్ రోడ్‌లో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లని ఆయన పరిశీలించారు. బీచ్ రోడ్ నుంచి రుషికొండ వరకూ ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సీఎంకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేశ్, ఐపీఎస్ అధికారులు వివరించారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీలో మంత్రుల కమిటీ, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. సెక్రటేరియట్ యూనిట్‌గా సిబ్బంది పర్యవేక్షణపై ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీ ఉండదని ముఖ్యమంత్రి - మిగతా3లో

## మోదీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం

- 140 కోట్ల భారతీయులకు దక్కిన గౌరవం
- 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3' ప్రధానం
- ఇరుదేశాల సంస్కృతి, సోదరభావం, వసుధైవ కుటుంబ భావనకు ప్రతీక
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని ఒకరు పర్యటించడం ఇదే ప్రథమం.



## నిలకడగా సోనియా గాంధీ ఆరోగ్యం

- వెల్లడించిన ఆస్పత్రి వర్గాలు
- అనారోగ్య సమస్యలతో ఆదివారం ఆమె ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే
- ప్రస్తుతం ఆమె ఆరోగ్యపరిస్థితిని వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నట్లు ఆస్పత్రి చైర్మన్ అజయ్ స్వరూప్ వెల్లడి

# పోలీసులతో మమల్ని అణచలేరు

-మొదటిపేజీ తరువాయి

జరిగింది..సుప్రీంకోర్టులో జరిగిన వాదనలు అనంతరం ఆయనను విడుదల చేయాలని సాక్షాత్తు సుప్రీంకోర్టు ఆదేశించింది.. కేసు నమోదు చేసిన తుళ్లూరు పోలీసుల పట్ల సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడాన్ని కోర్టు తప్పు పట్టింది. కేవలం చంద్రబాబుకు అనుకూలంగా వార్తలు రావటం లేదు అని కొమ్మినేని శ్రీనివాసరావు పై లక్ష్యకట్టి అరెస్ట్ చేశారు..చీమకి కూడా హాని చేయకుండా కలం కోసం పని చేస్తున్న జర్నలిస్ట్‌ను జైలులో పెట్టడం దుర్మార్గం. పోలీసుల అదుపులో ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజు పై అరమరావతి రాజధాని ప్రాంత ప్రజల ముసుగులో టీడీపీ గుండాలు దాడికి ప్రయత్నం చేశారు.. రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత కేవలం మైక్ ముందే హోం మంత్రి.. ఇకపై డిబేట్లు పెట్టే అవకాశం లేదు అంటూ హోం మంత్రి అనిత మాట్లాడడం సిగ్గుచేటు. చీకటి పడిన తరువాత కొమ్మినేని శ్రీనివాసరావును విడుదల చేయాలని చంద్రబాబు, లోకేష్ జైలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు..పోలీసులతో మమల్ని అణచలేరు' అని అంబటి రాంబాబు స్పష్టం చేశారు.



**అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు**

గుంటూరు: చంద్రబాబు బెదిరింపు రాజకీయాలకు ఇక భయపడేదని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ఈ క్రమంలో వైఎస్ జగన్ పర్యటనల విషయంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై హాట్ కామెంట్స్ చేశారాయన. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో అంబటి మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలను అడ్డుకోవాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ నెల 18వ తేదీన రెంటపాళ్ల పర్యటనకు ఆటంకాలు కలిగిస్తోంది. జనాలను పంపి హింసకు ప్రేరేపించాలని చంద్రబాబు కుట్ర పన్నుతున్నారు. ఈ క్రమంలోనే.. అనుమతి పేరిట విచిత్రమైన ఆంక్షలు పెడుతున్నారు. రెంటపాళ్లలో వైఎస్సార్‌సీపీ నేత నాగమల్లేశ్వరరావు పోలీసుల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారు. అతని కుటుంబ సభ్యుల పరామర్శకు జగన్ వెళ్తుంటే.. ప్రభుత్వం పిచ్చి చేష్టలకు దిగుతోంది. చనిపోయిన ఓ వ్యక్తి కుటుంబాన్ని పరార్శించడానికే జగన్ వెళ్తున్నారు. తమ కార్యకర్త చనిపోతే.. పార్టీ అధినేత పరామర్శించటం తప్పా?. మేమేమీ బహిరంగ సభలకు వెళ్లటం లేదు. కానీ పోలీసుల వ్యవహారశైలి చూస్తుంటే జగన్ అసలు బయటకు రావటానికి వీల్లేదన్నట్టుగా ఉంది.

**జగన్ గుంటూరు పర్యటనపై నారా లోకేష్ కుట్ర..**

పొదిలిలో కూడా రైతుల మీద అక్రమంగా కేసులు పెట్టి రాక్షసంగా వ్యవహరిస్తున్నారు. బందోబస్తు ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత పోలీసులదే. అంతేకానీ జగన్‌ను పర్యటించొద్దని అనడం కరెక్టు కాదు. జగన్ పర్యటనలో హింస సృష్టించేందుకు చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారు. అధికారం ఉందని అతిగా ప్రవర్తించద్దని ఆ తండ్రీకొడుకులకు చెప్తున్నాం. జనాన్ని పెట్టి కోడిగుడ్లు, టమోటాలు వేయించాల నుకోవటం దారుణం. జనాన్ని అణచి వేయాలనుకుంటే కుదరదు. చంద్రబాబు హెచ్చరికలు ఏపాటివో మా చిన్నప్పటి నుండి చూస్తూనే ఉన్నాం. ఆయన రాజకీయాలను చూసి మేము భయపడేది లేదు" అని అంబటి అన్నారు.

# రోజాకు వార్నింగ్ బెల్స్.. ఇక షోకు ప్యాక్‌ప్

**తిరుపతి :** మాజీ మంత్రి ఆర్కే రోజా మళ్లీ రాజకీయంగా యాక్టివ్ అయ్యారు. నగరిలోనే కాకుండా ఆమె కూటమి ప్రభుత్వంపై పెద్దయెత్తున విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజాపై ఇప్పటికే నమోదయిన కేసులను పోలీసులు వేగంగా పరిశీలిస్తున్నారని సమాచారం. టీడీపీ నుంచి వైసీపీలోకి వచ్చిన ఆర్కే రోజా నగరి నియోజకవర్గంలో రెండు సార్లు విజయం సాధించారు. మూడోసారి మాత్రం 2024 ఎన్నికల్లో గాలి భాను ప్రకాష్ చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత కొద్ది రోజులు రోజా మౌనంగానే ఉన్నారు. ఈ మధ్య కొన్ని బుల్లి తెర షోలలో కూడా ఆర్కే రోజా పాల్గొంటున్నారు. ఇదే సమయంలో వైసీపీకి వాయిస్ గా మారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లపై విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో చేరిపోయారంటున్నారు.రోజా చేస్తున్న వ్యాఖ్యల పట్ల కూటమి సర్కార్ సీరియస్ గానే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే ఆర్కే రోజాపై నమోదయిన కేసులను పరిశీలించాలని పోలీసులకు ఆదేశాలు పాలకుల నుంచి వెళ్లినట్లు తెలిసింది. మహిళ అయినంత మాత్రాన అవినీతి చేస్తే ఊరుకోవద్దని, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు వెళ్లడంతో ప్రస్తుతం ఆర్కే



రోజా చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు తెలిసింది. అందిన సమాచారం మేరకు ఆమెపై నమోదయిన కేసులను పరిశీలించి నోటీసులు ఇచ్చి విచారణకు కూడా పిలిచేందుకు పోలీసు అధికారులు సిద్ధమవుతున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది. ఆర్కే రోజా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తొలి రెండున్నరేళ్లు ఏపీఐఐసీ కార్పొరేషన్ ఛైర్మన్ గా పనిచేసి తర్వాత టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా పదవి బాధ్యతలను చేపట్టారు. కార్పొరేషన్ ఛైర్మన్ గా ఆమె తీసుకున్న నిర్ణయాలు వివాదాలుగా ఉన్నాయని చెబుతున్నారు. అదే సమయంలో మంత్రిగా ఉన్న సమయంలో ఆడుదాం ఆంధ్ర పేరిట వైసీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్రమంతటా క్రీడా సంబరాలను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపించారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని టీడీపీ నేతుల సీఐడీ అధికారులకు ఫిర్యాదు కూడా చేశారుకూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై సీఐడీకి ఫిర్యాదు చేశాయి. వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని వారు ఆరోపించారు. ఆర్కే రోజా పై కేవలం ఇదే కాకుండా తిరుమలలో దర్శనం టిక్కెట్ల విషయంపై కూడా ఫిర్యాదులు చేసే అవకాశాలున్నాయి. ఆడుదాం ఆంధ్ర కేసులో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పేరు కూడా వినపడింది. పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో సీఐడీ అధికారులు ఫైలు దుమ్ము దులుపుతున్నారని తెలిసింది. రెచ్చిపోతున్న రోజాను అడ్డుకట్ట వేయడానికి కేసు నమోదు చేసి విచారించడం మినహా మరొక మార్గం లేదని భావించి ఆ దిశగా చర్యలకు దిగుతున్నట్లు తెలిసింది. మరి ఆర్కే రోజా కేసులను తట్టుకుని ఎలా బయటపడతారన్నది చూడాల్సిందే.

# మరో ముంబైగా విశాఖ నగరం

-మొదటిపేజీ తరువాయి

పరిస్థితి రాదు." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

ఏడాది పాలన పూర్తైంది.. తొలి అడుగు వేశాం

ఎన్నో సవాళ్లు ఉన్నా.. ప్రజలు మెచ్చే విధంగా పాలన అందించామనే విషయాన్ని ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు. "గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని ఒక్క మాటలో చెప్పలేం. విశాఖలో తహసిల్దార్ కార్యాలయం, కలెక్టర్ ఆఫీసు, ప్రభుత్వాస్పత్రి సహా కనిపించిన ప్రతీ ప్రభుత్వ ఆస్తిని తాకట్టు పెట్టారు. మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. వచ్చే రెండేళ్లలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని కూడా వైసీపీ వాడేసింది. రాష్ట్రానికి చికిత్స చేయమని ఎన్డీఎకు ప్రజలు అవకాశం ఇచ్చారు. వైసీపీకి ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టారు. మాట తప్పం మడమ తిప్పం అంటూ చెప్పుకుని తిరిగిన వ్యక్తికి విశాఖ ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. అభివృద్ధి చేసి ఆదాయం సృష్టించి సంక్షేమం చేస్తామనేది కూటమి ప్రభుత్వ నినాదం. పాఠశాలలు తెరిచేలోగా తల్లికి వందనం నిధులు తల్లుల ఖాతాలో వేస్తామని చెప్పి మాట నిలబెట్టుకున్నాం. ఒకే రోజు రూ. 10 వేల కోట్లు తల్లుల ఖాతాల్లో కూటమి ప్రభుత్వం వేసిందని కాలరు ఎగరేసి ఘనంగా చెప్పండి. పేదల సేవలో భాగంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందచేస్తున్నాం. ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం ద్వారా ఏడాదికి రూ.34 వేల కోట్లు ఇస్తున్నాం. గతంలో చెత్త ప్రభుత్వం రాష్ట్రంలో చెత్తపై కూడా పన్నేసింది. దాన్ని రద్దుచేశాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు భర్తీ చేసేందుకు తొలిరోజే సంతకం చేశాం. భర్తీ ప్రక్రియ జరుగుతోంది. దీపం 2 ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ప్రారంభం అవుతుంది. జూన్ 20 తేదీన అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల ఆర్థిక సాయాన్ని మూడు విడతలుగా ఇవ్వనున్నాం. రాష్ట్రంలో ప్రజా హిత పాలన ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నాం. "అంటూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని టీడీపీ అధినేత వివరించారు.

**బ్రాండ్ విశాఖ... కూటమి ప్రభుత్వ ఆలోచన**

విశాఖ అభివృద్ధి బాధ్యత కూటమి ప్రభుత్వానిది. విశాఖ బ్రాండ్ ను పెంచితే ఆకాశమే హద్దుగా ఈ నగరం ఎదుగుతుంది.



విశాఖ లాంటి సహజ సిద్ధనగరం రాష్ట్రానికే తలమానికం, రాష్ట్రంలోనే ఎక్కువ తలసరి ఆదాయం వస్తున్న నగరం ఇది. ముంబైను మించిన స్థాయిలో విశాఖ అభివృద్ధికి ప్రణాళికలు చేస్తున్నాం. భోగాపురం విమానాశ్రయాన్ని త్వరగా నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నాం. త్వరలోనే సివిల్ ఏవియేషన్ యూనివర్సిటి విశాఖలోనే ఏర్పాటు కానుంది. మెట్రో రైల్ ప్రాజెక్టు వస్తుంది. టీసీఎస్, గూగుల్ లాంటి సంస్థలు వస్తున్నాయి. డేటా హబ్ , డేటా అనలిటిక్స్ కేంద్రాలు రానున్నాయి. సింగపూర్ నుంచి విశాఖకు సీ కేబుల్ వేయనున్నారు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ పరిశ్రమ త్వరలోనే నిర్మితమవుతుంది." అని చంద్రబాబు వెల్లడించారు.

**సెంటిమెంటును కాపాడాం**

స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ వంటి అంశాల్లో కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ సెంటిమెంటును కాపాడామని చంద్రబాబు కార్యకర్తలకు వివరించారు. "స్టీల్ ప్లాంటుకు ప్రైవేటీకరణ గండం వచ్చిన ప్రతిసారీ మనమే కాపాడాం. సెంటిమెంటు నిలబెట్టాం. అలాగే రైల్వే జోన్ సమస్యను పరిష్కరించాం. రైల్వే జోన్ కోసం భూమి ఇమ్మని కేంద్రం కోరినా గత ప్రభుత్వం పట్టించు కోలేదు. ప్రతి అంశంలోనూ కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడింది. అమరావతి రాజధానిగా అభ్యంతరం లేదని చెప్పారు. ఆ తర్వాత మూడు ముక్కలు చేసి అమరావతినే కాదు.. రాష్ట్రాన్ని నాశనం చేశారు. ట్రైబల్ యూనివర్సిటీని పూర్తి చేసేందుకు కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. కూటమి అభివృద్ధి ఆలోచనకు.. వైసీపీ విధ్వంస పాలనకు వ్యత్యాసం ఇదే" అని టీడీపీ అధినేత చెప్పారు.

**నాటకాల రాయుడు మాటలు మారుస్తున్నాడు**

పొదిలిలో రైతుల పరామర్శకంటూ వెళ్లి రౌడీయిజం చేశారు. నాటకాల రాయుడు మళ్లీ డ్రామాలు మొదలు పెట్టారని జగన్ వైఖరిని చంద్రబాబు ఎండగట్టారు. "పదవిలో ఉండి అధికారంతో రౌడీయిజం చేశారు. ఇప్పుడు రౌడీ షీటర్లను వెంటేసుకుని రౌడీయిజం చేస్తున్నారు. పరామర్శకు వెళ్లి రౌడీయిజం చేస్తాం, రుబాబు చేస్తాం, పోలీసులపై దాడి చేస్తామంటే కుదరదు. తెనాలి వెళ్లి రౌడీలను పలకరించి వస్తారా..? పులివెందుల మార్కు రాజకీయం చేస్తామంటే తోక కట్ చేస్తాం. బాబాయిని చంపి చేసిన డ్రామాలేశారు. కోడికత్తి డ్రామా కూడా చూశాం. ఎన్నికల్లో టైమ్ లో గులకరాయి డ్రామా ఆడారు. ఇదంతా గతం.. ఇకపై వారి ఆటలు సాగవు. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులతో పోరాటం చేస్తున్నాం. వారి ముసుగు తీస్తాం. ఈ పోరాటంలో ఎలాంటి రాజీ లేదు. అలాగే అవినీతి చేసిన వారినీ వదిలిపెట్టం. జగన్ ప్రభుత్వ హయాంలో చాలా మంది అవినీతికి పాల్పడ్డారు. పెద్ద ఎత్తున భూ అక్రమాలు జరిగాయి. భూ రికార్డులను గందరగోళం చేశారు. వేలాది పిటిషన్లు ఫిర్యాదులు వస్తున్నాయి. గతంలో చేసిన అక్రమాల నిగ్గు తేలుస్తాం. భూ అక్రమాలకు పాల్పడాలంటే వెన్నులో వణుకు పుట్టేలా చేస్తాం." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**పార్టీ కార్యకర్తలంతా యోగా దినోత్సవంలో పాల్గొనండి**

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని చంద్రబాబు సూచించారు. "జూన్ 21 తేదీన అంతర్జాతీయ యోగా డే విశాఖ లో నిర్వహిస్తున్నాం. మీరంతా యోగా డేలో పాల్గొనాలి. 3.18 లక్షల మందికి ఆర్కే బీచ్ లో యోగాసనాలు వేసేందుకు మ్యాట్లు వేస్తున్నాం. దీన్ని విజయవంతం చేసేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలి. ప్రభుత్వం చేసే ప్రతీ కార్యక్రమం లోనూ కార్యకర్తల భాగస్వామ్యం ఉండాలి. అందుకే యోగా దినోత్సవానికి కార్యకర్తలంతా రావాలని కోరుతున్నా. పొలిటికల్ గవర్నెన్సు అంటున్నాను కాబట్టి ఏ పనిజరిగినా కార్యకర్తల ద్వారానే జరగాలి. కార్యకర్తలను ఆదుకునే బాధ్యత పార్టీ నాయకత్వానిది. త్వరలోనే దీనిపై ఓ ప్రత్యేక కార్యక్రమం చేపడతాం. కార్యకర్తలందరినీ ఆర్థికంగా పైకి తీసుకువచ్చే కార్యక్రమాలను కూడా మొదలు పెడుతున్నాం." అని చంద్రబాబు చెప్పారు.

## యోగా నిర్వహణలో కొత్త రికార్డ్

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు స్పష్టం చేశారు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లోకి యోగా కార్యక్రమం ఎక్కేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. దాదాపు 3.4 లక్షల మంది ఒకే చోట యోగా చేయడానికి ఏర్పాట్లు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖలో ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక్కచోటే మూడు లక్షల మందితో యోగా చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఏపీవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా డేలో పాల్గొంటారని చెప్పారు. యోగా డేలో నేవీ 11 యుద్ధ నౌకలను ప్రదర్శిస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ఒక చారిత్రక కార్యక్రమానికి విశాఖపట్నం వేదిక అవుతోందని అన్నారు. 11ఏళ్ల యోగా డేకు విశాఖ అనువైన ప్రదేశమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

'ప్రశాంతతకు, పాజిటివ్ యాటిట్యూడ్‌కు నిలయం విశాఖపట్నం. ఇక్కడి ప్రజలకు ఒక పిలుపునిస్తే పాటిస్తారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖలో చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరారు. యోగాకు అనువైన ప్రదేశం విశాఖపట్నం. యోగా అందరి జీవితాల్లో భాగం కావాలి. ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు యోగా ద్వారా తగ్గుతాయి. యోగా అనేది వారసత్వ సంపద.. ప్రజల భవిష్యత్ కోసం చేస్తున్న పెద్ద ఈవెంట్ ఇది. అన్నివర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతున్నాం. యోగా ప్రివెంటివ్ హెల్త్‌కి బాగా ఉపయోగపడుతుంది. యోగాకు కొంత సమయం కేటాయించాలి. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ కోసం పనిచేస్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగాని ఎక్కువగా ప్రమోట్ చేస్తున్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మా లక్ష్యం' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

**22 రికార్డులు నమోదు చేయబోతున్నాం..**

'యోగా ద్వారా గిన్నిస్ రికార్డుతో పాటుగా సుమారుగా 22 రికార్డులు నమోదు చేయబోతున్నాం. వర్షం వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేశాం. ప్రస్తుతం వర్షం వచ్చేందుకు ఆస్కారం లేదు.సెంట్రల్ ఇన్స్‌స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి అండ్ యోగా చేయాలని ఆలోచన చేస్తున్నా%శీ%. యోగాని సమర్థవంతంగా, నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమం తదనంతరం కూడా యోగాని కొనసాగిస్తాం' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## సెర్ప్‌కు 25 ఏళ్లు.. సీఎం చంద్రబాబు ప్రశంసలు

**అమరావతి, జూన్ 16:** గ్రామాల ఆర్థిక అభివృద్ధి కోసం, గ్రామాల్లో పేదరిక నిర్మూలన కోసం తీసుకొచ్చిన గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)ను మహిళలు ఓ ఉద్యమంలా తీసుకెళ్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు. తొలుత వెలుగు అనే ఓ కార్యక్రమాన్ని చేపట్టగా.. అది కాలక్రమేనా సెర్ప్‌గా రూపాంతరం చెందిందన్నారు. సెర్ప్‌ను తీసుకొచ్చి నేటికి 25 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా గ్రామీణ మహిళలకు, సెర్ప్ ఉద్యోగులకు సీఎం అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ముఖ్యమంత్రి పోస్ట్ చేశారు.

**చంద్రబాబు ట్వీట్ ఇదే..**

'సరిగ్గా 25 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు అనే ఒక మారుమూల ప్రాంతంలో వెలుగు అనే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించాను. గ్రామీణ ప్రాంత మహిళల భాగస్వామ్యంతో గ్రామాల ఆర్థికాభివృద్ధిని సాధించడమే ఆనాటి ప్రాజెక్టు లక్ష్యం. అది కాలక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (%ాజు-ాా%)గా రూపాంతరం చెందింది. అప్పటి నుంచి లక్షలాది గ్రామీణ మహిళల జీవితాలలో, వేలాది గ్రామాలలో నిరంతరం అభివృద్ధి వెలుగులు నింపుతూ గ్రామీణ పేదరిక నిర్మూలనకు సెర్ప్ నిరంతరం కృషి చేస్తోంది. సెర్ప్ కార్యకలాపాలలో భాగస్వాములవుతూ... నవసమాజ నిర్మాతలై గ్రామీణ పేదరిక నిర్మూలనను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకువెళ్తున్న గ్రామీణ మహిళలకు... వారిని ప్రగతి పథంలో నడిపిస్తున్న సెర్ప్ ఉద్యోగులకు ఈ సందర్భంగా అభినందనలు' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## మాపై నమ్మకంతో ఎన్డీయేను ప్రజలు మూడుసార్లు గెలిపించారు

-మొదటిపేజీ తరువాయి

మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండేవారు. ప్రస్తుతం 52 కోట్ల మందికి సేవలు అందుతున్నాయి. దేశవ్యాప్తంగా 15 కోట్ల మందికి జలజీవన్ మిషన్ కింద మంచినీటి సరఫరా జరుగుతోంది. 12 కోట్ల మందికి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాం" అని పురందేశ్వరి తెలిపారు.

## 20నే విశాఖకు మోడీ..

-మొదటిపేజీ తరువాయి

భాగంగా రాష్ట్రవ్యాప్తంగా యోగా అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు. విశాఖపట్నంలోని ఆర్‌కె బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు జరిగే యోగా ప్రదర్శనలో భారీ ఎత్తున ప్రజలు భాగస్వాములవుతారని అధికారులు భావిస్తున్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగమయ్యేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఎనీఱజీనిటప్త్రీజీ.జీజూ.ఱనీల.తిని వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ఒకేసారి 5 లక్షల మంది యోగా చేయడానికి వీలుగా? వేదికను సిద్ధం చేస్తున్నారు. ఉదయం 6:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. అనేక ప్రముఖ యోగా గురువులు, యోగా అభ్యాసకులు వస్తారు. దీనితో పాటు 1000 యోగా పార్కులు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. యోగా దినోత్సవం సందర్భంగా 45 నిమిషాల ప్రోటోకాల్‌లో దాదాపు 20 ఆసనాలు ప్రధానమంత్రి చేస్తారు. ఇవి మొదటిసారి యోగా చేసేవారు కూడా సులభంగా చేయగలిగే ఆసనాలుఈ కార్యక్రమంపై కేంద్ర మంత్రి ప్రతాప్ రావు జాధవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసారి యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రధాన కార్యక్రమం ఈసారి విశాఖపట్నంలో జరుగుతుంది. 5 లక్షల మందికిపైగా పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అనేక దేశాల ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

## కుప్పడం పట్టుకు జాతీయ అవార్డు

**గుంటూరు :** బాపట్ల జిల్లాలోని చీరాలకు ప్రత్యేకమైన. "కుప్పడం పట్టు చీరల'కు జాతీయ అవార్డు లభించింది. ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద కుప్పడం పట్టు చీరకు జాతీయ అవార్డును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెల 14వ తేదీన న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవం జరుగునుందని ఆ ఉత్తర్వులలో పేర్కొంది. చీరాల కుప్పడం పట్టు చీరకు ప్రకటించిన జాతీయ అవార్డును బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిఅందుకోనున్నారుసంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన చీరాల కుప్పడం చీరలకు మార్కెట్‌లో ఇప్పటికే కొంత డిమాండ్ ఉంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా జాతీయ అవార్డు ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం పొందనుంది. దీంతో చేనేతల కష్టం ఇక ఫలించనుంది. జాతీయ మార్కెట్ లోనూ కుప్పడం చీరలు ప్రత్యేకతను సంతరించుకోనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చీరాల పట్టు వస్త్రాల వ్యాపారుల్లో ఆనందం నెలకొంది.చీరాలలో మాత్రమే దొరికే కుప్పడం పట్టు వస్త్రాలకు తనదైన ప్రత్యేకత ఉంది. వీటిని మగ్గాలపై మాత్రమే నేస్తారు. ఎంతో నాణ్యతగా కలర్ ఫుల్ గా ఉండే కుప్పడం పట్టు చీరలు లైట్ వెయిట్ గా ఉంటాయి. అందుకే వీటిని ధరించడానికి మహిళలు ఉత్సాహపడుతుంటారు. అయితే రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉండే ఉప్పాడ, ధర్మవరం లాంటి పట్టు వస్త్రాలతో పోలిస్తే కుప్పడం పట్టుకు ఇంతవరకు పాపులర్ కి అంతగా లభించలేదు. దానికోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేకమైన చర్యలు చేపట్టారు. జనవరి 9న జరిగిన కేంద్ర బృంద పర్యటనలో ప్రత్యేకంగా కొప్పడం పట్టు వస్త్రాలతో ఒక చిన్న సైజు ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్లో జరిగిన ఈ కార్యక్రమంలో కుప్పడం పట్టు వ్యాపారస్తులు రకరకాల చీరలను ప్రదర్శించారు. కుప్పడం పట్టు క్వాలిటీ స్పెషాలిటీలతో సంతృప్తి చెందిన కేంద్ర బృందం ఇప్పుడు జాతీయ అవార్డుకు కుప్పం పట్టును సిఫార్సు చేసింది. దేశ వ్యాప్తంగా కుప్పడం పట్టు పాపులారిటీకి ఈ అవార్డు దోహదపడుతుందని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆనందం వ్యక్తం చేశారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ



# రాజారెడ్డి రాజ్యాంగ పాలన కన్నా ఎన్.డి.ఏ. పాలనే మంచిది.

## - జిల్లా టెలికాం అడ్వైజరీ బోర్డు సభ్యులు మేకల కృష్ణ.

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఇప్పుడు అంబేద్కర్ రాజ్యాంగం గుర్తుకు రావడం చాలా విడ్డూరంగా ఉన్నదని జిల్లా టెలీకమ్యూనికేషన్స్ సలహామండలి సభ్యులు మేకల కృష్ణ వైయస్సార్ సిపి నాయకులను ఎద్దేవా చేశారు. 2019-2024 మధ్య ఆ పార్టీ 5 సంవత్సరాల పాలనా కాలంలో అంబేద్కర్ రాజ్యాంగం ఎందుకు గుర్తుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. నేటి ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని, అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అమలు చేయడం లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను మేకల కృష్ణ తిప్పి కొట్టే ప్రయత్నం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాకు సోమవారం ఒక ప్రకటనను విడుదల చేసారు. నాటి జగన్ పాలనలో జనసేన పార్టీ అధ్యక్షులు కొణెదల పవన్ కళ్యాణ్ పెళ్ళిళ్లు, కుటుంబ సభ్యుల గురించి నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ కార్యక్రమాల వేదికలపై విమర్శలు చేస్తున్నప్పుడు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు భార్యని అసెంబ్లీ సాక్షిగా అవమానిస్తే గుర్తుకు రాని అంబేద్కర్ రాజ్యాంగం వల్లభనేని వంశి, పోసాని కృష్ణమురళీ, బొరుగెడ్డ అనిల్, రాజు కసిరెడ్డి, నాటి ప్రభుత్వంలో పనిచేసిన అవినీతి ఐఏఎస్, ఐపిఎస్ అధికార్లను అరెస్టు చేసినప్పుడు మాత్రమే గుర్తుకు రావడం వైయస్సార్ సిపి నాయకుల అవకాశవాద రాజకీయాలకు అద్దం పడుతుందని మేకల కృష్ణ విమర్శించారు.



నర్సీపట్నం ప్రభుత్వ ఆస్పత్రి డాక్టరు సుధాకర్ కరోనా విధుల్లో ఉండి మాస్కు అడిగితే డాక్టర్ను పిచ్చివాడిగా ముద్రవేసి చంపారని, సీతానగరంలో ఒక దళితయువకుడు అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అడ్డుకున్న, పోలీసు స్టేషన్లోనే ప్రశ్నించిన పాపానికి దళిత యువకుడికి స్థానిక వైయస్సార్సిపి నాయకులు శిరోముండనం చేసి, ఆ బాధితుడిపైనే అక్రమ కేసులు పెడితే బాధితుడు రాష్ట్రపతికి ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. అప్పుడు రాజారెడ్డి రాజ్యాంగమే కదా నడిచించింది. అప్పుడు భారత రాజ్యాంగం ఎందుకు గుర్తుకు రాలేదని కృష్ణ ప్రశ్నించారు. నాడు ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి మరణం సానుభూతితోనే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 151 అసెంబ్లీ స్థానాల్లో అఖండంగా మెజార్టీతో గెలిపించి పరిపాలన జగన్ చేతికి అందిస్తే 2019 - 2024 లో ఐదేళ్లు ముఖ్యమంత్రి జగన్ తనదైన శైలిలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తూ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి, యితర పార్టీల నాయకులు, కార్యకర్తలపై అన్యాయంగా, అక్రమంగా కేసులు పెట్టి గ్రామల నుండి పారిపోయే విధంగా వేదించిన, చంపేసిన దాఖాలాలు వైయస్సార్ నాయకులు మర్చిపోతే ఎలా అని మేకల కృష్ణ నిలదీశారు. మీ ప్రభుత్వ పాలనలో మీరు అమలు చేయని అంబేద్కర్ రాజ్యాంగాన్ని నేడు అమలు జరపమంటే ఎలా... మీ పాలనలో ప్రభుత్వ ఆస్తులు, ప్రజల సొంత ఆస్తులను వైఎస్ఆర్సిపి నాయకులు, నాటి ఎమ్మెల్యేలు, ఎంపీలు దౌర్జన్యంగా తీసుకున్న సంఘటనలను ఇప్పటికింకా ప్రజలు మర్చిపోలేదని, అదే విధంగా పరిపాలనను సర్వనాశనం చేసిన దాఖలాలు అనేకమైనవి ఉన్నాయని, అక్రమ మద్యం పాలసీతో లక్షల కోట్ల రూపాయలు ప్రజల సొమ్మును కొల్లగొట్టిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పట్టుగొమ్మలైన అమరావతి, పోలవరం ప్రాజెక్టులను సర్వనాశనం చేశారని, జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో మాస్కు అడిగినందుకు నర్సీపట్నం డాక్టరును కొట్టి చంపిన దాఖలాలు, అదేవిధంగా రాష్ట్రంలో దళితులు, బలహీన వర్గాలపైన కుల, మతాలకు అతీతంగా దాడులు చేసి ఎన్నో అరాచకాలు చేశారని అటువంటి వైఎస్ఆర్సిపి నాయకులు ప్రస్తుత కూటమి ప్రభుత్వం పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని గగ్గోలు పెడుతున్నారని, అనాడు జగన్ ప్రభుత్వంలో రాజారెడ్డి పాలన కొనసాగింది కాబట్టే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ 11 మంది ఎమ్మెల్యేలకు పరిమితమైందని దెప్పి పొడిచారు. ప్రభుత్వం ముసుగులో 2019-2024 వైయస్సార్ కాంగ్రెసు పార్టీ పాలనలో అక్రమాలకు పాల్పడిన నాయకులను, అధికార్లను నేటి కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం శిక్షిస్తుంటే రెడ్ బుక్ రాజ్యాంగ పాలనని కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇప్పుడైనా కళ్ళు తెరిస్తే బాగుంటుందని జిల్లా టెలికమ్యూనికేషన్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ హితవు పలికారు.

## ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం ఇవ్వండి



**కాకినాడ రూరల్, చీడిగ, విశ్వం వాయిస్ న్యూస్:** పేరు :పావని తండ్రి పేరు :సురేష్ తల్లి పేరు :సంధ్య వయసు:10 సంవత్సరాలు ఎత్తు: సుమారు 3.1/2 అడుగులు ఛాయా: తెలుపు రంగు , అడ్రస్: చిడిగా హైవే రోడ్డు పక్కన గల కొత్త కాలనీ, నియర్ రైతు భరోసా కేంద్రం పక్క వీధి, చీడిగా గ్రామం కాకినాడ రూరల్ మండలం, వివరాలు కలిగిన పై ఫోటోలోని అమ్మాయి సోమవారం అనగా తేదీ.16.06.2025 ఉదయం 9:30 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లిపోయినట్లు, ఆమె ఆచూకీ తెలిసినవారు వెంటనే ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ సెల్ :9440796555 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా కోరుచున్నాము.

సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్
ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్

## తొర్రిగడ్డ ఎత్తిపోతల పథకం పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం లో గల తొర్రిగడ్డ ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు ఇబ్బందులు లేకుండా కాలువ కూడిక పనులు తక్షణమే ప్రారంభించాలని రాజానగరం నియోజకవర్గం శాసన బత్తుల బలరామకృష్ణ అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ నిత్యం అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళుతుందనిఅన్నారు. గత వైసిపి పాలనలో గడచిన ఐదేళ్లలో విధ్వంస పాలనలో భాగంగా రైతులకు సాగునీరు అందించడంలో విఫలమైందని అన్నారు. కాలువల పూడిక తీయకుండా రైతులను అన్ని విధాలుగా నష్టపరిచిన పరిస్థితులు గత ప్రభుత్వంలో మనం చూసామని అన్నారు. ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తులు చేయవలసిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉండడం వలన త్వరలోనే ఈ ఎత్తిపోతల పథకాలు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి మోటార్లు రీప్లేస్ చేసి పైపులైన్లు రీప్లేస్ చేసి కాలువలు అన్ని పూర్తిస్థాయిలో పూడికలు తీసి రిటైనింగ్ వాళ్ళ నిర్మించాలని ప్రభుత్వం ఆలోచూస్తుందని అన్నారు. రైతులకు సాగునీరు ఇబ్బంది లేకుండా ఉండేందుకు పరిస్థితిని ప్రభుత్వం దగ్గరకు తీసుకెళ్లామని అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆర్థిక సమస్యలు ఉన్నందున తాత్కాలిక మరమత్తులు చేయాలి అని కూటమి నాయకులందరూ కలిసి ఒక ఒక మాట మీదకు వచ్చారన్నారు. రైతులకు ఈ సంవత్సరం రెండు పంటలకు ఇబ్బంది లేకుండా పూడికలు తీసేలా చైర్మన్ శ్రీను, వైస్ చైర్మన్ రాజు, కూటమి నేతలందరూ కలిసి కాలువలు కూడికలు తీయించి రైతులకు సాగునీరు విషయంలో ఇబ్బందులేకుండా చూస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాసనసభ్యుల ఆగ్రహంతో వైయస్సార్ పేరును తొలగించిన అధికారులు.

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని పశ్చిమగూడెంలో వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, వైయస్సార్ రైతు భరోసా భవనాలపై గత ప్రభుత్వ పేర్లను చూసిన రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆదివారం సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో గత ప్రభుత్వ పేర్లను తొలగించకుంటే కఠిన చర్యలు తప్పవని వైద్య, వ్యవసాయశాఖ అధికారులను హెచ్చరించారు. సోమవారం వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, వైయస్సార్ రైతు భరోసా భవనాలపై వైయస్సార్ పేరుతో పాటు జగన్మోహన్ రెడ్డి ఫోటోను తొలగించారు.







## వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 110.640 కేజీల గంజాయి స్వాధీనం

### నలుగురు ముద్దాయి లను అరెస్టు చేసిన కాకినాడ జిల్లా పోలీసులు

**కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపిఎస్. జిల్లాలో ఎక్కడా గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు ఉండటానికి వీల్లేదని, అదేవిధంగా నేషనల్ హైవే జాతీయ రహదారి 216 మీద నిఘా పెట్టి, విస్తృత వాహన తనిఖీలు చేపట్టి, గంజాయి రవాణాన్ని పూర్తి స్థాయిలో అరికట్టాలన్న ఆదేశాలతో, ప్రతిరోజు వాహనాలు తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. అన్నారు. ఈ వాహన తనిఖిలలో భాగంగా ఈ రోజు అనగా 16.06.2025 తేదీన ఉదయం గండేపల్లి మండలం జాతీయ రహదారి -16 రోడ్డు ఎంపీడీవో ఆఫీసు కి ఎదురుగా అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఒక మారుతి స్విఫ్ట్ కారు స్వాధీనం చేసుకుని, 3 మంది పురుష ముద్దాయిలు, ఒక చైల్డ్ కన్ఫ్లిక్ట్ విత్ లా లను అదుపులోకి తీసుకొని వారి వద్ద 110.640 కేజీల గంజాయిని, 4 మొబైల్ ఫోన్లు, మరియు 3,500/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని మీడియా తెలిపారు. గండేపల్లి పోలీస్ స్టేషన లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. నలుగురు ముద్దాయిలు సీలేరు కి చెందిన ఒక వ్యక్తి సహకారంతో సీలేరు నుండి తిరుపతి మీదుగా తమినాడుకు చెందిన ఒక వ్యక్తికి గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా పై ముద్దాయిలను పట్టుకోవడం జరిగినది. ఈ కేసును పెద్దాపురం ఎస్డిపిఓ శ్రీ హరి రాజు ఆధ్వర్యంలో ముద్దాయి లను అరెస్ట్ చేసిన జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ ను, దర్యాప్తులో పాల్గొన్న గండేపల్లి ఎస్సై యూ వీ శివ నాగ బాబు ను మరియు సిబ్బందిని కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ బిందు మాధవ్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

**ముద్దాయిల వివరాలు :-**

1) కళ్ళపల్లి నాగేంద్ర, గొండువోలు రావూరు , నెల్లూరు జిల్లా (ఇతనిపై రెండు ఎర్రచందనం కేసులు తోటంబేడు తిరుపతి అర్బన్ జిల్లా, పుల్లంపేట కడప జిల్లా లో కలవు. రెండు గంజాయి కేసు లు కావలి ఎక్సైజ్ పిఎస్ నెల్లూరు జిల్లా, ఓబులార్ పల్లి పిఎస్ అన్నమయ్య జిల్లాలలో గతంలో కేసులు కలవు) .

2) షేక్ సధాక్ వల్లి, చిత్వేల్, కడప జిల్లా, (ఇతనిపై ఒక పాత గంజాయి కేసు కలదు ధూల్ పేట పీస్, తెలంగాణ )

3) పందిళ్లపల్లి శివ కుమార్, చిత్వేల్, కడప.

4) చైల్డ్ కాన్ఫికిట్ విత్ లా , గొండువోలు గ్రామం %ఠ% పోస్ట్, రావూరు , నెల్లూరు జిల్లా. మొత్తానికి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# డయేరియా అంతం చేయడమే లక్ష్యం

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ డెస్క్:** కాకినాడ జిల్లాలో సోమవారం డయేరియా నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతిసారం కారణంగా పిల్లల మరణాలు సున్నాకి చేరుకోవడమే అంతిమ లక్ష్యం" దేశంలో బాల్య విరేచనాలు ఒక ముఖ్యమైన ప్రజారోగ్య సమస్య మరియు ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో మరణాలలో 4.8% కు దోహదం చేస్తాయి. బాల్య విరేచనాల కారణంగా వచ్చే దాదాపు అన్ని మరణాలను ముందస్తుగా గుర్తించడం, నిర్వహణ మరియు (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్) ను జింక్ మాత్రలతో పాటు ముందుగానే ఉపయోగించడం మరియు విరేచనాల సమయంలో పిల్లలు తగినంత పోషకాహారం తీసుకోవడం ద్వారా నిర్జలీకరణ నివారణ ద్వారా నివారించవచ్చు. ఈ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించడానికి, ఆరోగ్య మరి యు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2025లో "స్టాప్ డయేరియా ప్రచారాన్ని" అమలు చేస్తోంది. దీనికి సంబంధించి స్టాప్ డయేరియా ప్రచారం" 2025 రెండు దశల్లో నిర్వహించబడుతుంది: (%ఆ%) సన్నాహక దశ: 2వ తేది జూన్ నుండి - 15 జూన్ 2025 వరకు మరియు (%ఆఆ%) అమలు దశ: 16వ తేది జూన్ నుండి - 31 జూలై 2025 వరకు నిర్వహించాల్సిన ప్రధాన కార్యకలాపాలలో ఇవి ఉన్నాయి ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు ఉన్న ఇళ్లకు ద్వారా జింక్ యొక్క కో-ప్యాకేజింగ్ పంపిణీ, ఆరోగ్య కేంద్రాలు %ఠ% అంగన్‌వాడీ స్థాయిలలో -జింక్ కార్నర్‌ల ఏర్పాటు ఈ అతిసారం నివారణ కోసం ప్రధాన కార్యకలాపాలు : సురక్షితమైన తాగునీరు మెరుగైన పారిశుధ్యం చేతులను సబ్బు మరియు నీటితో కడగడం, ప్రత్యేకమైన వాటితో సహా తగిన పోషకాహారం,తల్లిపాలు %ఠ% సరైన పరిపూరకరమైన ఆహారం మంచి వ్యక్తిగత మరియు ఆహారం పరిశుభ్రత, సంక్రమణ నివారణ మరియు టీకా ప్రాముఖ్యత గురించి ఆరోగ్య విద్య. జింక్‌తో ప్రారంభ చికిత్స కీలక పాత్ర పోషిస్తుంది.




# సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్ అందరూ ఏర్పాటు చేసుకోవాలి



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో గ్రామీణ ప్రాంతాలతో పాటు అర్బన్ ప్రాంతాల్లో పీఎం సూర్య ఘర్ పథకం కింద లబ్ధి గృహలపై సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటు చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో పీఎం సూర్య ఘర్ పథకం కింద లబ్ధి గృహలపై సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటు, రిజిస్ట్రేషన్ పురోగతి, డ్వాక్రా మహిళలకు స్త్రీ నిధి రుణాలు మంజూరు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఏపీఈపీడీసీఎల్, డీఆర్డీఏ, మెప్మా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..జిల్లాలో సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటు వేగవంతం చేయాలన్నారు. ప్రాముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలతో పాటు అర్బన్ ప్రాంతాల్లో పీఎం సూర్య ఘర్ పథకం కింద లబ్ధిదారుల గృహలపై సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటు చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మండల వారిగా లక్ష్యానికి అనుగుణంగా నూరు శాతం కృషి చేయాలని ఆయన తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటుకు బ్యాంకర్ల ద్వారా రుణం మంజూరు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. జిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా పీఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలపై పట్టణ లబ్ధిదారులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పట్టణాల వారిగా సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్ ఇన్స్టాల్ చేసే వేండర్స్ ను మెప్మా సిబ్బంది సమన్వయం చేసుకొని ఆయా పట్టణాల్లో లబ్ధిదారులతో సమావేశాలు ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్, డీఆర్డీఏ పీడి జీ. శ్రీనివాసు రావు, మెప్మా పీడీ బి.ప్రియంవద, ఎల్డీఎం సీహెచ్ఎస్వీ ప్రసాద్, ఏపీవోలు, ఆర్పీలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన ఏపీడబ్ల్యూజేఎఫ్ బృందం

### జర్నలిస్టుల పిల్లలకు 50శాతం అమలయ్యే విధంగా చూడాలి

### కలెక్టర్ ను కోరిన ప్రతినిధులు



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి జర్నలిస్టుల పిల్లల చదువులకే 50శాతం రాయితీ గల సర్కులర్ ను జిల్లావ్యాప్తంగా అమలు చేయాలని జారీ చేశారు. అయితే దీనిపై కొన్ని ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలు నిరాకరించడంతో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్ ) సోమవారం కలెక్టర్ షాన్మోహన్ సగిలి ని కలిసి వాస్తవ పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందించారు. కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతడ నవీన్ రాజ్, ప్రధాన కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు గునిపే శోభన్ బాబు లు మాట్లాడుతూ ఇటీవల కలెక్టర్ షాన్మోహన్ విడుదల చేసిన జర్నలిస్ట్ పిల్లల చదువుల రాయితీకై 50 శాతం అమలు చేయాలని సర్కులర్ ను జారీ చేశారని కానీ వాస్తవ పరిస్థితులకు కొన్ని పాఠశాలలో 50 శాతం అమలు చేస్తున్నప్పటికీ కొన్ని పాఠశాలలు మాత్రం నిరాకరిస్తున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు 50శాతం రాయితీ కలిగే విధంగా కలెక్టర్ కృషి చేయాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ జిల్లా వ్యాప్తంగా అమలయ్యే విధంగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# స్పందన అర్జీ పరిష్కార వేదికలో 255 అర్జీలు స్వీకరించిన కలెక్టర్

**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 16:** అర్జీ దారుల నుండి అందిన అర్జీలకు నూటికి నూరు శాతం నాణ్యమైన పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లాస్థాయి అధికారులు ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డిఆర్ఓ రాజకు మారి, డ్వామా పిడి ఎస్ మధుసూదన్, ఏవో కాశి విశ్వేశ్వరరావు, ఎస్ డి సి కృష్ణమూర్తి, డి ఎల్ డి ఓ రాజేశ్వరరావులు అర్జీ దారుల నుండి సుమా రుగా 255 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అధికారులు అర్జీదారుల సమస్యల పై సానుకూలంగా స్పంది స్తూ ప్రజాసమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కార మార్గాలు అందించాలని లేనిపక్షంలో ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రా య సేకరణలో రీఓపెన్కు ఆస్కారం ఏర్పడుతుందని ఆయన స్పష్టం చేశారు ప్రతి అర్జీని ప్రాథమికంగా క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారిస్తూ అర్జీదారు ని సంతృప్తే ధ్యేయంగా పరిష్కార మార్గాలను చూపాలని ఆయన స్పష్టం చేశారు.పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత



అధికారులదేనన్నారు. పీజీఆర్ఎస్లో నమోదవుతున్న అర్జీలకు నిర్ణీత గడువు లోగా పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారు లపై ఉందన్నారు. అర్జీలు ఏ స్థాయిలోనూ పెండి%శీ%గ్ ఉండరాదన్నారు.అర్జీదారుల సమస్యను అధికారులు ఓపిగ్గా విని పరిష్కార మార్గాన్ని తెలపాల్సిన బాధ్యత ఉందన్నారు. సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని అర్జీదారులలో కలిగించాలన్నారు. అర్హతను పరిశించాలని, అనర్హత ఉంటే తగిన కారణాలను అర్జీదారునికి వివరిస్తూ ఎండార్స్మెంట్ కూడా ఇవ్వాలని ఆదేశించారు. పరిష్కారమైన అర్జీదారులతో ఐవీఆర్ఎస్ ద్వారా ఉన్నతాధికారులు వారి సంతృప్తి స్థాయిని తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను అవసరమైతే సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కారం ఉండాలన్నారు. గడువు లోగా పరిష్కరించాల్సిన అర్జీలపై అధికారులు దృష్టి పెట్టాలని, గడువు తీరిన అర్జీలు ఏ శాఖ లోనూ పెండి%శీ%గ్ ఉండరాదని జిల్లా కలెక్టర్ అన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ పిజిఆర్ఎస్ దరఖాస్తులపై సంబంధిత శాఖల జిల్లా అధికారుల తో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయి తీరాజ్ ఎస్సీ పి రామకృ ష్ణారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ.సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి జిల్లా వ్యవసాయ అధి కారి బోసు బాబు, ఎల్ డి ఎం కేశవ వర్మ, ఏ ఎస్ ఓ శరత్, సహాయ పౌరసర ఫరాల మేనేజర్ నాగేశ్వర రావు, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూర్ భాషాలకు సమాన అవకాశాలు ఇవ్వాలి

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** రాష్ట్రంలో నూర్ భాషాలకు అన్ని అంశాల్లో సమాన అవకాశాలు ఇవ్వాలనీ డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూర్ భాషా సంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం పేర్కొ న్నారు. విజయవాడ లోని రాష్ట్ర ప్రభుత్వ సచివాలయంలో నూర్ భాషా దూదేకుల సమస్యలపై అధికారులతో చర్చించినట్లు సోమవారం ఆయన తెలిపారు. నూర్ భాషా టిడిపి నాయకులు టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా ,నూర్ బాషా ఫెడరేషన్ మాజీ చైర్మన్ డా. బాబన్ టీడీపీ నూర్ బాషా సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ సుభాన్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరా, నూర్ బాషా సంఘం యువ నాయకులు షేక్ ఆరిఫ్ , నూర్ బాషా సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు షేక్ ఇబ్రహీం ,షేక్ సర్దార్, తదితరులు పాల్గొన్నారని వెల్లడిం చారు. అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ ప్రభుత్వ కార్యదర్శి శ్రీధర్ ని, వెనుకబడిన తరగతుల సంక్షేమ ప్రభుత్వ కార్యదర్శి సత్యనారాయణని కలిసి నూర్ భాషా దూదేకుల ముస్లింలు ఎదుర్కొంటున్న అనేక సామాజిక అంశాలపై, సమస్యలపై వారితో చర్చించినట్లు చెప్పారు.సార్వత్రిక ఎన్నికల లో నూర్ భాషా లకు ఇచ్చిన హామీల అమలుపై చర్చించినట్లు చెప్పారు. దానికి అధికారులు సానుకూలంగా స్పందించార న్నారు. ముఖ్యంగా నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేసి వంద కోట్లు రూపాయలు కేటాయించా లన్నారు. ఇస్లామిక్ బ్యాంకుఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో నూరుబాషాల జనగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.మైనారిటీ హోదాకు గతంలో ఇచ్చిన సర్క్యులర్లకు సంబంధించిన వాటిని జీవోలుగా జారీ చేయాలన్నారు. ముస్లిం మైనార్టీలకు వర్తించే పథకాలన్నీ నూర్ భాషాలకు వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. నూర్ భాషా



సమాజానికి చెందిన వ్యక్తులు ఇప్పటివరకు వివిధ బోర్డులలో అనగా జిల్లా,రాష్ట్ర వక్ఫ్ బోర్డులు, హజ్ కమిటీ సభ్యులుగా మాత్రమే అవకాశం పొందారన్నారు. అధ్యక్షులుగా ఎన్నడూ నియమించబడలేదన్నారు. కొందరు ఉర్దూ మాట్లాడే ముస్లిం సమాజ సభ్యులు నూర్ భాషా సభ్యులుగా మాత్రమే ఉండాలని, అధ్యక్ష పదవికి అర్హులు కాదని వాదిస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధ్యక్షులుగా పనిచేసిన వాళ్ళు ఎవరు లేరని అలా ఎవరైనా అధ్యక్షులుగా చేసి ఉంటే ఆధారాలు చూపించాలని అలా ఎవరైనా చేసి ఉంటే మీరు కూడా అధ్యక్ష పదవికి పోటీ చేయొచ్చని వాదించడం నియంతృత్వ ధోరణి కి నిదర్శనమని విమర్శించారు. ఇంతవరకు అధ్యక్ష పదవి ఇవ్వకపోవడమే ఒక వివక్ష ఒక కుట్ర ఒక వెనుకబాటు తనానికి సంకేతమని పేర్కొన్నారు. పెత్తందారి వ్యవస్థను సూచిస్తుందన్నారు. ఈ వాదన వారి దృష్టిలో సమంజ సంగా ఉన్నప్పటికీ, ఇది నూర్ భాషా సమాజం అమాయకత్వాన్ని అవకాశాల నుండి వంచనను స్పష్టంగా చూపిస్తుందనీ వాపోయారు. ఇప్పటివరకు నూర్ భాషా సమాజానికి అధ్యక్ష పదవులు ఇవ్వకపోవడం వారి అర్హత లేనట్టు కాదన్నారు. నూర్ భాషా సమాజం తమకు కూడా అధ్యక్ష పదవులలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేయాలన్నారు.

## ఖాతాలలో జమ అవుతున్న సొమ్ము తల్లికి వందనం అమలు అభినందనీయం గుబ్బల మూర్తి



**కొత్తపేట జూన్ 16.విశ్వం వాయిస్ న్యూస్ :** ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం అర్హత ఉండి జమ కానీ వారికి రెండవ విడతలో జమ అయ్యే అవకాశం.ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని తాజాగా తల్లికి వందనం పేరుతో కూటమీ ప్రభుత్వం తల్లుల ఖాతాలలో సొమ్ము జమ చేస్తున్నారు. ఇది చాలా శుభ పరిణామం తల్లులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థిని విద్యార్థులకు ఇది ఎంతో గాను ఉపయోగపడుతుందనీ టిడిపి సీనియర్ నాయకులు గుబ్బల మూర్తి తెలిపారు.చదువుకునే విద్యార్థులు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని అన్న మాట ప్రకారం డబ్బులు తల్లుల ఖాతాలలో జమ అవుతున్నాయి. విద్యకు ప్రభుత్వాలు చేయూతనం దివ్వాలి. సమాజంలో విద్యకు ప్రాముఖ్యత పెరిగింది.ఆర్థిక పరిస్థితులు ఉన్న లేకపోయినా పిల్లలను బాగా చదివించాలని తల్లిదండ్రులు ఆశిస్తున్నారు.దానికై శ్రమిస్తున్నారు. నేటి ఆధునిక చదువులలో ఫీజులు తల్లిదండ్రులకు భారంగా ఉంది. చదువుకయ్యే ఖర్చులు పెరిగాయి.అటువంటి తరుణంలో పిల్లల చదువులకి ప్రభుత్వం సహాయం అందించి ప్రోత్సహించటం విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం భరోసా కల్పించినట్లు అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం అందించిన సహాయానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతున్నారని గుబ్బల మూర్తి తెలిపారు.

## యోగాను ప్రతీ ఒక్కరూ తమ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి

**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 16. విశ్వం వాయిస్ న్యూస్.** భారతీయ సంస్కృతిలో యోగా అంతర్భాగమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్,ఆర్డీవో శ్రీకర్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శరీరం, మనసులను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి యోగా



అత్యుత్తమమార్గమ న్నారు. ప్రస్తుతం ఆధునిక జీవన శైలి వల్ల ప్రజలు అనేక మానసిక,శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. నిత్యం యోగ, ప్రాణాయామం సాధన చేయడం ద్వారా రుగ్మతలు లేని జీవితాన్ని పొందవచ్చని సూచించారు. యోగాను ప్రతీ ఒక్కరూ తమ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో ఆహ్లాదకర వాతావరణంలో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్ని ఇచ్చిందని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఈవో నల్లం సూర్య చక్రధరరావు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### అతిసారవ్యాధిపై అవగాహన పెంచుకోవాలి ఎమ్మెల్యే

**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 16. విశ్వం వాయిస్ న్యూస్.** చిన్నారుల్లో ప్రబలే అతిసార వ్యాధిపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకొని వ్యాధి రాకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు.ఆత్రేయపురం పిహెచ్సి వైద్యాధికారుల ఆధ్వర్యంలో వాడపల్లి లో జరిగిన అతిసార వ్యాధి అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చిన్నారులకు చేతుల పరిశుభ్రత పట్ల అవగాహన పెంచాలన్నారు. సరైన సమయంలో టీకాలు వేయించాలన్నారు. పరిశుభ్రమైన నీటినే త్రాగించాలన్నారు.



అనంతరం చిన్నారులకు విటమిన్ – ఏ డ్రాప్స్ ను వేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తన చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఆత్రేయపురం పిహెచ్సి వైద్యాధికారి, వైద్య సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అధిక లోడుతో అన్ని అనర్థాలే,గీత దాటితే వారిపై చర్యలు తప్పవు రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్

**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 16. విశ్వం వాయిస్ న్యూస్.** వాహనాలపై అధికులోడుతో వెళితే అన్ని అనర్థాలే జరుగుతాయని,దానిని గుర్తించిన ప్రభుత్వం నూతన కఠిన వాహన చట్టాలను ప్రవేశపెట్టిందని,ఎవరైనా గీత దాటితే వారిపై చర్యలు తప్పవని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ హెచ్చరించారు. ఆలమూరు మండలం జొన్నాడ సెంటర్ వద్ద సిఐ విద్యాసాగర్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా పరిమితికి మించి అదికలోడుతో వెళుతున్న వాహనాన్ని గుర్తించి వాహనానికి నూతన వాహన చట్ట ప్రకారం రూ.20 వేలు అపరాధ రుసుము విధించి, తక్షణం ఆ సొమ్మును స్థానికంగా గల ఈ సేవ ద్వారా ప్రభుత్వ ఖజానాకు జమ చేయించారు.అలాగే పలు వాహన డ్రైవర్లతో పాటు ద్విచక్ర వాహనదారులకు తమ వాహనాలకు సంబంధించిన అన్ని దస్త్రాలు వాహనంతో ఉంచుకోవాలని, అలాగే ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వారికి అవగాహన కల్పించారు. అలాగే మైనర్లకు వాహనాలను ఇస్తే వారి కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



## మహాత్మాగాంధీ న్యూ క్లాత్ కాంప్లెక్స్‌లో అక్రమాలు

పలు అనధికార కట్టడాలు గ్రామపంచాయితీకి పన్నుల ఎగవేత...

బినామీ షాపుల హవా...

మాజీ ఎంపీపీ అడబాల ఆరోపణలు...



**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్...** ద్వారపూడిలోని మహాత్మాగాంధీ న్యూ క్లాత్ కాంప్లెక్స్‌లో పలు అక్రమాలు జరుగుతున్నాయని మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షుడు అడబాల బాబ్జీ ఆరోపించారు. సోమవారం స్థానిక వస్త్ర మార్కెట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసోసియేషన్ నిర్వహణలో 696 షాపులు ఉండగా, గ్రామపంచాయితీ అధికార లెక్కల్లో మాత్రం కేవలం 327 షాపులుగానే నమోదైనట్టు చెప్పారు. ఇందులో 306 షాపులు బినామీల పేర్లతో నడుస్తున్నాయని, వీటికి రెంటల్ అగ్రిమెంట్లు లేకపోవడం వల్ల జీఎస్‌టీ సంఖ్యలు నమోదు కాలేదని, దీంతో బ్లాక్ మార్కెట్ లావాదేవీలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ షాపుల ద్వారా ఏడాదికి రూ.46 లక్షలు అసోసియేషన్ వసూలు చేస్తున్నప్పటికీ, గ్రామపంచాయితీకి కేవలం రూ.38 వేలు మాత్రమే పన్నుగా చెల్లిస్తున్నదని ఆరోపించారు. అలాగే ఎ-1 నుంచి ఎ-63 వరకూ ఉన్న షాపులకు అసోసియేషన్ రూ.32 లక్షల అద్దె వసూలు చేస్తున్నప్పటికీ, గ్రామపంచాయితీకి కేవలం రూ.15 వేలు మాత్రమే పన్నుగా చెల్లించడమంటే ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగుతున్నాయో స్పష్టమవుతుందన్నారు. అయితే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఇన్‌కం టాక్స్, జీఎస్‌టీ, పంచాయితీ పన్ను రూపంలో లక్షల రూపాయలు వచ్చేలా ఉండాల్సిన వేళ, అసోసియేషన్ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతోందని బాబ్జీ విమర్శించారు. ఈ అంశంపై కేంద్ర విజిలెన్స్ కమిషన్, రాష్ట్ర విజిలెన్స్ కమిషన్, ఆదాయపు పన్ను శాఖలకు ఫిర్యాదు చేయనున్నట్టు బాబ్జి తెలిపారు.

## మండల వ్యవసాయ అధికారిగా కె. ధర్మ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** అంబాజీపేట మండల వ్యవసాయ అధికారిగా కె. ధర్మ ప్రసాద్ అధికార బాధ్యతలను సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయదారులకు, రైతులకు అందుబాటులో ఉంటానని అన్నారు . రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చినా నేరుగా సంప్రదించవచ్చునని అన్నారు. అన్నివిధాలా సహకారం సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ప్రస్తుతం అంబాజీపేట మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించిన సిహెచ్ డి విజయ కుమార్ అంబాజీపేట వ్యవసాయ శాఖ లో సాయిల్ టెస్టింగ్ ల్యాబొరేటరీ వ్యవసాయ అధికారిగా బదిలీ అయినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన సేవలను గుర్తించి పలువురు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు రైతు సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొని కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కె. ధర్మ ప్రసాద్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## కమ్మిరెడ్డి పాలెం నుంచి వాడపాలెం రహదారి అభివృద్ధి ఎమ్మెల్యే




**కొత్తపేట జూన్16.విశ్వం వాయిస్ న్యూస్ :** వైసిపి హయంలో నిర్లక్ష్యానికి గురైన రహదారుల నిర్మాణం, అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానం దరావు వ్యాఖ్యానించారు.కొత్తపేట నుం చి వాడపాలెం వరకూ రూ.3కోట్లతో త్వరలో నిర్మాణం చేపట్టనున్న రహదా రిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఆఫీసర్ పి రామకృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ డివిజనల్ ఆఫీసర్ ఏవి సూర్య నారాయణ లతో కల్సి పరిశీలించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించనున్న ఈ రహదారికి ఇటీవలే నిధులు మంజూరు అయ్యాయి. అత్యంత పారదర్శకంగా రహదారి నిర్మాణ పనులను చేపట్టి, త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో జె ఈ వీరభద్రరావు, తాసిల్దార్ రాంబాబు, తృమా బాబు, బూసి జయలక్ష్మి భాస్కరరావు, అధికారులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్రేయపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 16. విశ్వం వాయిస్ న్యూస్.** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆత్రేయపురంలో రూ.20.65లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన సీసీ రహదారుల నిర్మాణానికి ఆయన భూమిపూజ నిర్వహించారు. అనంతరం రజకపేటలో 40 వేల లీటర్ల కెపాసిటీతో, రూ.77లక్షల అంచనా విలువతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బండారు కాలనీలో 60వేల లీటర్ల కెపాసిటీతో, రూ.84 లక్షల వ్యయంతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ కు శంకుస్థాపన నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జి ఎస్ డబ్ల్యు యస్ ఎంప్లాయిస్ సొంత మండలాల్లో పోస్టింగ్ ఇవ్వండి ఎమ్మెల్యేకి వినతి



**కొత్తపేట జూన్ 16. విశ్వం వాయిస్ న్యూస్ :** జి ఎస్ డబ్ల్యు యస్ ఎంప్లాయిస్ అందరూ విన్నవించుకొనేది అందరికీ రీసెంట్ గా ట్రాన్స్ఫర్ ల కోసం జీవో నెంబర్ 5 రిలీజ్ చెయ్యడం జరిగినది దీనిలో ముఖ్యంగా సొంత మండలంలో పోస్టింగ్ ఇవ్వరాదని తెలిపియున్నారు. కానీ జి ఎస్ డబ్ల్యు యస్ ఎంప్లాయిస్ యొక్క శాలరీస్ 30 వేలు మాత్రమే ఇంత తక్కువ శాలరీ అయినా కానీ ఎంప్లాయిస్ అందరూ పని చేస్తున్నారంటే అది సొంతం ఉండడంవల్లే అంతే కాకుండా ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతి పథకానికి అత్యంత కచ్చితంగా అమలు చేయడానికి సొంత మండలంలో పోస్టింగ్ ఉండటంవల్ల సమయానికి అన్ని రకాల సర్వీసులు ప్రజలకు అందిస్తున్నారు అని తెలియజేస్తున్నాము. ఇంత చిన్న ఉద్యోగులకి వేరే మండలం వెళ్లి పని చేయాలంటే ట్రావెలింగ్ కోసమే చాలా వరకు డబ్బు వెచ్చించాల్సి వస్తుంది. కావున ఎంప్లాయిస్ అందరూ కోరుకునేది ఏమనగా మాపై దయతలచి సొంత మండలంలో పోస్టింగ్లు ఇప్పించాలని డిఎస్డబ్ల్యూఎస్ ఎంప్లాయిస్ అందరూ కోరుకుంటున్నాము అని తెలియజేశారు.

# అంగన్వాడి వర్కర్లకు అందని సంక్షేమం

**అంగన్వాడీ వర్కర్లకు గత ప్రభుత్వ హయాంలో ఒక్క సంక్షేమం పథకం అమలు కాలేదు**

**12 వేల జీతం ఉన్నవారు సంక్షేమ పథకాలకు అర్హులైతే మేము అర్హులం కాదా.?**

**రాయవరం మండల అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు డి. ఆదిలక్ష్మి**






**రాయవరం,జూన్17,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్** : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో అంగన్వాడీ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని కోరుతూ, అంగన్వాడి కార్యకర్తలు స్థానిక రాయవరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట, రాయవరం మండల అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు డి. ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో నిరసన తెలిపుతూ, ఎమ్మార్వో ఐ.పి శెట్టి కి వినతి పత్రం అందజేశారు, అనంతరం స్థానిక విలేకరులతో ఆదిలక్ష్మి మాట్లాడుతూ,అంగన్వాడి వర్కర్లను ఆన్లైన్లో ప్రభుత్వ ఉద్యోగులుగా చూపడం వలన, తమకు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని, రాయవరం మండల సెక్టార్ లో 14 మంది అంగన్వాడి వర్కర్లను అనర్హులుగా పేర్కొంటూ,తల్లికి వందనం సంక్షేమ పథకం అందలేదని, గత ప్రభుత్వ కాలంలో ఒక్క సంక్షేమ పథకం కూడా తమకు అమలు కాలేదని వాపోయారు.నెలకు రూ.12000 లలోపు ఆదాయం ఉన్నవారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని ప్రభుత్వం చెబుతుందని కానీ తమకు నెలకు అన్నీ కలిపి రూ.11,500 ల గౌరవ వేతనం ఇస్తున్నారని, ఈ రకంగా కూడా తాము సంక్షేమ పథకాలకు అర్హులం గా ప్రభుత్వాలు గుర్తించాలని కోరారు, అంగన్వాడీ వర్కర్లు ప్రభుత్వ ఉద్యోగులు అయితే కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని,పెన్షన్,పిఎఫ్,ఇఎస్ఐ తదితర సౌకర్యాలు ఏమయ్యాయని ప్రశ్నించారు, అరకొర జీతంతో బ్రతికీడుస్తున్న అంగన్వాడీ వర్కర్లకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయవరం మండల సెక్టార్ లీడర్స్ ఎస్. కృష్ణకుమారి, వై. పద్మావతి,కమల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## రాయవరం లో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ



**రాయవరం,జూన్17, విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్** మండల కేంద్రమైన రాయవరంలో ఒకటో నెంబర్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లచ్చిరెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో, మండల విద్యాశాఖ అధికారి వై. సూర్యనారాయణ అధ్యక్షతన సోమవారం విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు వుండవల్లి రాంబాబు పాల్గొని, విద్యార్థులకు చిన్నతనం నుండి విద్యలో పోటీతత్వం అలవర్చుకోవాలని, ఉన్నత శిఖరాలు చేరాలి అంటే ఏకాగ్రత ముఖ్యమని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సిహెచ్ వరలక్ష్మి,ఎన్డీఏ కూటమి నాయకులు దేవిశెట్టి కోటేశ్వరరావు (చిన్ని), దొంతంశెట్టి బాలకేదారీశ్వరుడు, కోట వెంకటరమణ, చెరుకూరి సత్యనారాయణ చౌదరి (బాబి), ఉపాధ్యాయులు కె. నాగిరెడ్డి, ఎం. రామకృష్ణ, లచ్చిరెడ్డి సత్యనారాయణ, ఎస్. వెంకటరమణ, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనంపై తప్పుడు ప్రచారం చేస్తున్న వైసీపీ నేతలు

## చౌకబారు ఆరోపణలు జగన్ రెడ్డి కో మానుకోవాలి...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** ప్రతీ తల్లి సంతోషంగా ఉండేలా తల్లికి వందనం అమలు చేస్తుంటే అది చూసి ఓర్వలేని జగన్ రెడ్డి %డ% కో మాత్రం కల్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మండిపడ్డారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తుంటే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారని దుయ్యబట్టారు. రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని, దమ్ముంటే రుజువు చెయ్యాలని సవాల్ చేశారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయటమే వైసీపీ నేతల పని అని విమర్శించారు. కనీసం తల్లికి కూడా గౌరవం ఇవ్వలేని జగన్ రెడ్డి నేడు తల్లికి వందనం గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. వైసీపీ హయాంలో అమ్మ ఒడి రూ.13 వేలు ఇచ్చారని అంటే రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా? తాడేపల్లి ప్యాలెస్ కు చేరాయా? వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుందన్నారు. కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా? చెప్పాలన్నారు. కాని ఇప్పుడు 67 లక్షల మంది విద్యార్థుల తల్లులకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం అన్నారు. ఇందు కోసం రూ.8,700 కోట్లు విడుదల చేయటం జరిగిందన్నారు. పాఠశాలలు తెరిచేలోగా పథకం అమలు చేస్తామని మాట ఇచ్చాం... దానిని నిలబెట్టుకున్నాం అన్నారు. ఇకనైన చౌకబారు ఆరోపణలు జగన్ రెడ్డి %డ% కో మానుకోవాలని ఎమ్మెల్యే వేగుళ్ళ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి రిమ్మలపూడి వేణుగోపాల దొర, అమలాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు వై.ఆర్.కె.పరమహంస, రాయవరం మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి మాధవరావు, పసలపూడి గ్రామశాక అధ్యక్షులు మల్లిడి సూర్రెడ్డి, పధాన కార్యదర్శి అనసూరి శ్రీను, మాజీ ఎంపిటిసి నల్లమిల్లి వెంకన్నబాబు, తదితర్లు పాల్గొన్నారు.

## మానవత్వంతో విరిసిన దాతృత్వం

**ఉన్నవాడు కొంచెం ఇస్తే లేని వాడే ఉండదు.. సినీ కవిత్వానికి రూపం**

**స్నేహ స్వచ్ఛంద సేవా టీం సభ్యుల ఔదార్యం....**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్** రాయవరం మండలంలో కొంతమంది సభ్యులు మానవతా దృక్పధంతో "స్నేహ స్వచ్ఛంద సేవ" పేరుతో సమూహంగా ఏర్పడి. వారు సంపాదించుకున్న ఆదాయంలో ప్రతినెలా కొద్దిపాటి మొత్తం నిరుపేదల సహాయార్థం దాతృత్వంతో ఆర్థికంగా సహకరస్తూ, సేకరించిన సొమ్ముతో ప్రతి నెల ఒక నిరుపేద కుటుంబానికి చేయూతనివ్వాలనే సంకల్పంతో, నిరుపేద కుటుంబాలకు, ఆపదలో ఉన్నవారికి సహాయం అందిస్తూ తమ దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. ప్రతి నెల చేసే కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రోజున రాయవరం మండలం లోని వెంటూరు గ్రామంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన పిల్లి వెంకటరమణ అనారోగ్యంతో మృతి చెందగా, భార్య పిల్లలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని, వారికి స్నేహ స్వచ్ఛంద సేవ టీం తరపున సభ్యులంతా కలిసి రెండు నెలలకు సరిపడా నిత్యాచార సరుకులు, 50 కేజీల బియ్యం, కిరాణా, కూరగాయలు, కొంత నగదును అందజేసి భార్యా పిల్లలకు అందించి మనోధైర్యాన్ని చెప్పడం ద్వారా తమ మానవత్వాన్ని చాటుకున్నారు. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ఉన్నవాడు కొంచెం ఇస్తే లేనివాడే ఉండదు అని ఒక కవి చెప్పిన మాటలను నిజం చేస్తూ, మనుషులలో మానవత్వం మిగిలే ఉందని తెలియజేసే సేవా కార్యక్రమాలలో ముందుంటున్నారని వెంటూరు గ్రామానికి చెందిన పెద్దలు, చుట్టుప్రక్కల వారు స్నేహ స్వచ్ఛంద సేవ టీం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్నేహ స్వచ్ఛంద సేవ టీం సభ్యులు పాల్గొన్నారు.

## అతిసార వ్యాధి గోడ పత్రిక ఆవిష్కరించిన కలెక్టర్



**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ జూన్ 16:** అతిసార వ్యాధి (డయే రియా)మహమ్మారి పట్ల వైద్య శాఖ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు అతిసార వ్యాధి పై ముద్రించిన ప్రచార కరపత్రాన్ని ఆయన ఆవిష్క రించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రానున్న రెండు నెలల పాటు పల్లెల్లో మురికి వాడల్లో స్టాప్ డయేరియా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు.స్టాప్ డయే రియా క్యాంపెయిన్ సందర్భంగా జూన్ నుంచి జూలై 31 వరకు రెండు నెలలపాటు జిల్లా వ్యాప్తం గాస్టాప్ డయేరియా క్యాం పెయిన్ నిర్వహించాలన్నారు దీనిలో భాగంగా ఈనెల 16 నుండి ప్రతి ఇంటికి 2 ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు 14 జింక్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు అదే విధంగా ప్రతి పీహెచ్సీ సిహెచ్సి హెల్త్ హెల్త్ సెంటర్లు అంగన్వాడీ కేంద్రాలు జిల్లాలో 2,456 వరకు ఉన్నాయని వీటిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు జింక్ మాత్రలు సమృద్ధిగా అందుబాటులో ఉంచామ న్నారు. అతిసార వ్యాధితో బాధపడేవారు ఈ యొక్క కేంద్రాలను సందర్శించి ఓ ఆర్ ఎస్ జింక్ మాత్రలు వాడాల న్నారు. మైల్డ్, సివియర్, సీరియస్ కేసులకు సం బంధించి ఏ బి సి ప్లాన్ ఉందని, సివియర్ సీరియస్ కేసులు ఆసు పత్రులలో వైద్య సేవలు పొందాలన్నారు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తామని, తల్లికి అతిసారపై అవగాహన కల్పించుట, ఏఎన్ఎం, ఆశా, ఇబ్బంది ద్వారా గృహ సందర్శనలో భాగంగా అతిసార లక్షణాలు కనుగొంటారన్నారు. హెల్త్ వెల్నెస్ సెంటర్ల పరిధిలోని అన్ని పాఠశాలల్లోని బడి పిల్లలకు హ్యాండ్ వాష్, పరిశుభ్రత గురించి అవ గాహన కల్పిస్తారన్నారు. అతిసార ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు నీటి యొక్క నాణ్యతను పరీక్షించుట, నీటిలో నాణ్యత లోపించిన యెడల పంచా యతీ సిబ్బందితో క్లోరినేషన్ చేయించుట ద్వారా సురక్షిత నీరు అందేలా చూడాలన్నా రు. ఈ కార్యక్రమంలో అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ సిహెచ్వి భరత లక్ష్మి,, జిల్లా ఇమ్యూని కేషన్ అధికారి బీవీవి సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ పథకాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పుడు ఆ పథకాలను మీరెందుకు అమలు చేస్తున్నారు

## ముఖ్యమంత్రి కి తోట సూటి ప్రశ్న...

## జగన్మోహన్ రెడ్డి నమ్మకం చంద్రబాబు అంటే మోసం పుస్తకం ఆవిష్కరణ...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన పథకాలు మీరెందుకు కొనసాగిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు ప్రశ్నించారు.సోమవారం మండపేట విజయలక్ష్మి నగర్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు రాష్ట్రంలో జగన్ హయాంలో నిరుపేదలు ఎంతో ఆనందంగా ఉండేవారని అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చిన తరువాత గత ఏడాదిగా నిరుపేదలు సంక్షేమ ఫలాలు అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పథకాలు కొనసాగితే మరో శ్రీలంకల రాష్ట్రం అవుతుందని గ్లోబల్ ప్రచారం చేసిన మీరు ప్రస్తుతం వాటిని ఎందుకు పేర్లు మార్చి అనుసరిస్తున్నారు.జగన్మోహన్ రెడ్డి అవలంబించిన విధానాలు మీరు అవలంబిస్తున్నారని లేనిచో మీ ప్రభుత్వంకి అధోగతి పడుతుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయనంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. గత ఏడాదిగా కూటమి ప్రభుత్వం చేసిన అరాచకాలు దుర్మార్గాలను ఆయన వివరించారు. రాష్ట్రంలో 766 మంది వైసీపీ నాయకులు కార్యకర్తలపై అత్యాయత్నాలు జరిగాయన్నారు.390 మంది వైసీపీ కార్యకర్తలను కూటమి ప్రభుత్వం హత్య చేయించిందన్నారు. అదేవిధంగా 203 మంది మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు జరిగాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా కూటమి ప్రభుత్వం లోకేష్ రాజ్యాంగం, రేడ్ బుక్ రాజ్యాంగాన్ని రాష్ట్రంలో అమలు జరుగుతుందన్నారు. వైసిపి వీటిని ప్రతిఘటిస్తుందన్నారు. వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలపై 2466 అక్రమ కేసులు బనాయించి 500 మందిని జైలలో పెట్టారన్నారు. అదేవిధంగా 249 సోషల్ మీడియా యాక్టివిస్టులపై 729 అక్రమ కేసులు పెట్టి వారిలో 79 మందిని జైలుకు పంపారన్నారు. పాత్రికేయులను కూడా కూటమి ప్రభుత్వం వదల్లేదు అన్నారు 11 మంది పాత్రికేయులపై భౌతిక దాడులు జరిగాయని అదేవిధంగా 63 మంది పాత్రికేయులపై అక్రమ కేసులు పెట్టి 8 మందిని జైల్లో పెట్టారన్నారు. నాలిక మందం మీకే ఉందని మీకు నాలిక మద్దు మారిపోయి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారన్నారు. నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పని చేసిన మీరు ఏనాడైనా నిరుపేదల సంక్షేమానికి కృషి చేశార అని ఆయన విమర్శించారు.ఈ ఒక్క పథకమైన ఉచితంగా పేదలకు అమలు చేశారా అని ఎద్దేవా చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో ప్రవేశపెట్టిన పథకాలకు పేర్లు మార్చి ఇచ్చిన ఇదే తప్ప కొత్త పథకాలను ప్రజలకు ఇవ్వాలన్న ఆలోచన మీ ప్రభుత్వానికి ఉందదన్నారు.సమావేశంలో చైర్ పర్సన్ ప్రతివాద నూక దుర్గారాణి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, కర్రి పాపారాయుడు, ఎంపీపీలు నౌడు వెంకటరమణ, ఉండమట్ల శ్రీనివాసు, విప్ పోతంశెట్టి ప్రసాద్, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ ముమ్మిడివరపు బాపిరాజు, పిల్ల వీరబాబు, సిరిపురపు శ్రీనివాస్, కుడిపూడి రాంబాబు, దూల వెంకన్న బాబు, మందపల్లి రవి, అయ్యప్ప ఎర్రగుంట అయ్యప్ప, మెండు భవాని,మారిశెట్టి సత్యనారాయణ, యారామటి వెంకన్న బాబు, సలాది వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ -గోపాల స్వామి అన్నదాన పథకమునకు విరాళం




**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 16. విశ్వం వాయిస్ న్యూస్.** ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ %డ% గోపాల స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి అన్నదాన పథకమునకు బెంగుళూరు వాస్తవ్యులు కలిగొట్ల రామకృష్ణ సీతమహాలక్ష్మి దంపతులు వారి కుమారుని పేరున రూ.10,116/- లు విరాళంగా సమర్పించియున్నారు. దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడమైనది అని ఆలయ కార్యనిర్వాహణాధికారి తెలియజేశారు.

## చెల్లూరులో విద్యార్థులుకు విద్యామిత్ర కిట్లు సరఫరా



**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్** రాష్ట్ర ప్రభుత్వం అనేక విప్లవాత్మక మార్పులతో విద్యారంగాన్ని ప్రక్షాళన చేస్తుందని, చెల్లూరు తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చుంద్రు వీర్రాజు(రాజు) పేర్కొన్నారు. రాయవరం మండలం చెల్లూరు గ్రామంలో శ్రీ సర్వారాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్టు పంపిణీ చేసే కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు, పాఠ్యపుస్తకాలు అందజేశారు. హై స్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు జి మెహర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో, ఎస్ఎంసి చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చెల్లూరు గ్రామ తెదేపా సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షుడు చుంద్రు వీర్రాజు(రాజు), మాజీ సర్పంచ్ మారంపూడి రాజ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని, ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందజేసే సౌకర్యాలను వినియోగించుకొని విద్యలో ఉన్నత స్థితికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ బ్రహ్మాజీషా, రాఘవరాజు, సత్య కుమారి, వెంకటరత్నం, విద్యార్థిని విద్యార్థులు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ జిల్లా ఎడిషన్

మంగళవారం 17 జూన్ 2025
www.viswamvoice.com



## కాకినాడ జిల్లా పోలీసుల యోగాభ్యాసం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేది నీ పురస్కరించుకుని, కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్., వారి ఆదేశాల మేరకు, కాకినాడ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆర్మడ్ రిజర్వు పోలీసులు సామూహిక యోగా అభ్యాసాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర" వేడుకలలో భాగంగా ఈ కార్యక్రమం జరుగుతుందని, యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడుతుందని కాకినాడ జిల్లా ఎస్పీ తెలిపారు. నిత్యం ఒత్తిడికి లోనయ్యే పోలీసు సిబ్బందికి యోగా ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. నిత్యం యోగాసనాలు మరియు ప్రాణాయామం చేయడం ద్వారా శారీరక బలం మెరుగుపడతాయి అని, విధులను మరింత సమర్థవంతంగా నిర్వర్తించడానికి సహాయపడుతుంది అని, ఇతరులకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడానికి ప్రేరణ కలిగిస్తుంది అని అన్నారు. ప్రజలు మరియు యువత ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏఆర్ ఎస్. శ్రీనివాసరావు, డి.ఎస్.పి శ్రీహరిబాబు, అడ్మిన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మూర్తి, ఎ ఆర్, ఎస్ పీ ఎఫ్ సిబ్బంది, క్యూ ఆర్ టీ బృందాలు, హోంగార్డులు పాల్గొన్నారు.

## జిఆర్‌టి గ్రాండ్ హోటల్‌లో యోగా శిక్షణ కార్యక్రమం

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఉదయం స్థానిక జి ఆర్ టి గ్రాండ్ హోటల్ లో ఆయుష్ శాఖ, జి ఆర్ టి గ్రాండ్ హోటల్ సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడ పరిధిలోని జిల్లా అధికారులకు యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి యోగా తరగతులను ప్రారంభించారు. హాజరైన శిక్షణార్థులకు జిల్లా రెవెన్యూ అధికారి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు మాట్లాడుతూ యోగాంధ్ర 2025 కార్యక్రమం జూన్ 21 వ తేదీన ఉన్నందున మే 21 వ తేదీ నుండి జూన్ 21 వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఈ నెల రోజులైనా యోగాభ్యాసాన్ని నిత్యం కొనసాగించడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలను పొందాలని కోరారు. అనంతరం యోగాచార్య చిట్టిబాబు ఆహూతులకు వివిధ యోగాసనాలు, ప్రాణాయామ ప్రక్రియల శిక్షణ నిర్వహించి, వాటి సాధన వల్ల కలిగే ఆరోగ్యం ప్రయోజనాలను వివరించారు. అలాగే బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు ధ్యానం, రాజయోగం అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యులు డా . మహ్మద్ షాహిద్ అలీ. , జి ఆర్ టి గ్రాండ్ హోటల్ జి ఎం శివ కృష్ణ, సేల్స్ మేనేజర్ అనిత ,జిల్లా అధికారులు, యోగ గురువులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగ ప్రదర్శన చేసిన సాత్విక అందరిని మన్ననలు పొందారు.

## తాళ్లరేవులో గజమాలతో ఎంపీ హరీష్ మాధుర్ కు ఘన స్వాగతం



**తాళ్ళరేవు, విశ్వంవాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం లోని తాళ్ళరేవు జాతీయ రహదారి 216పై అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ కు తెలుగుదేశం పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు జక్కల ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఎంపీ హరీష్ మాధుర్ ఇటీవల మన దేశంలో ని కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాద దుశ్చర్యను ప్రపంచ దేశాలకు తెలియజేయాలి అనే ఉద్దేశంతో భారతీయ బృందం విదేశీ పర్యటనలో భాగంగా వెళ్లి మిత్ర దేశాలకు ఉగ్రవాద దుశ్చర్యకు వివరించి, ఉగ్రవాదం ప్రపంచానికే ముక్కు అని ప్రపంచ దేశాలతో సమావేశాలు నిర్వహించి సోమవారం స్వదేశానికి వస్తున్న సందర్భంగా ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేసామని అన్నారు. అధిక సంఖ్యలో స్త్రీలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. బైపాస్ రోడ్ లోని కాకినాడ నుండి వస్తున్న ఏం పీకు పెద్ద క్రేన్ తో గజమాల తీసుకువచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోజక్కల ప్రసాద్ బాబు, సాధనాల వెంకట శివరామకృష్ణ, సాధనాల ప్రసాద్, వూడా రాంబాబు, వడ్లమూరి సతీష్, పితాని సత్తిబాబు, పోల్నాటి సుభాష్, పినిపే నాగేంద్రరావు, టేకుమూడి లక్ష్మణరావు, దున్న సింహాద్రి, ధూళిపూడి బాబి, టేకుమూడి లక్ష్మణరావు, అధిక సంఖ్యలో స్త్రీలు తెలుగుదేశం పార్టీ మండల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## శంఖవరం ఎంపిడిఓగా లక్ష్మీరెడ్డి నియామకం



**శంఖవరం, విశ్వం వాయిస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎ.లక్ష్మీరెడ్డి సోమవారం నియమితులు అయ్యారు. ఇప్పటి వరకు ఐ.పోలవరం మండలంలో ఎంపిడిఓగా విధులను నిర్వర్తించిన ఈయన ప్రస్తుత తాజా బదిలీల్లో భాగంగా శంఖవరం ఎంపీడీవోగా బాధ్యతలను స్వీకరించారు. బుధవారం 02.04.2025 న విధుల్లో చేరి కేవలం రెండున్నర కాలం పాటు శంఖవరం ఎంపిడిఓగా విధులను నిర్వర్తించిన నూనె మురళీకృష్ణ గంగాధర్ ప్రసాద్ సాధారణ బదిలీల్లో భాగంగా కిర్లంపూడి మండలానికి బదిలీపై వెళ్ళారు. తాజా ఎంపిడిఓ లక్ష్మీరెడ్డిని మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు పర్వత రాజబాబు, మండల పరిషత్తు కార్యాలయ సిబ్బంది, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎపిఓ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం గ్రామాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. గ్రామాల్లో మురుగు నీరు లేకుండా, పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామన్నారు.

# ట్యాబ్‌లతో మెప్మా అంతర్జాల ఆధారిత సేవలు సులభం

## - "మెప్మాకు" ట్యాబ్‌లను పంచిన ఎమ్మెల్యే సత్యప్రభ



**శంఖవరం, విశ్వం వాయిస్ :** మెప్మా సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు దేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల సంకీర్ణ ప్రభుత్వం ఉచితంగా అందజేసిన స్యామ్సంగ్ ట్యాబ్‌లతో ఆ శాఖలో అంతర్జాల ఆధారిత ప్రజా సేవలు ఇకపై మరింత సరళతరం కానున్నాయని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వం తరపున పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తూ సేవలందించే మెప్మా సిబ్బందికి ఈ టాబ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 నియోజకవర్గాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు 9,000 ట్యాబ్‌లను అందించే సామూహిక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నిర్వహించింది. ఇందులో భాగంగా కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మెప్మా కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ సభ్యులు 26 మందికి రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత సాంసంగ్ ట్యాబులను సోమవారం నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల నిర్మాణం, ఆధార్ సీడింగ్, బ్యాంకు లింకేజ్, స్త్రీ నిధి, వడ్డీ లేని రుణాలు వంటి క్రియాశీలక విధులు నిర్వహణకు ఈ ట్యాబులు ఉపయోగపడతాయని అలాగే ఆర్థిక, సాంకేతిక, ఆరోగ్యం మరియు సామాజిక అభివృద్ధి సేవలను ఇకపై రిసోర్స్ పర్సన్స్ టాబ్లను వినియోగించుకుని ఆన్లైన్ ద్వారా సులభతరంగా వారి విధులను నిర్వర్తించవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళా సాధికారతకు, సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సహకారం అందిస్తోంది. ఈ క్రమంలోనే స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు రుణాలు అందిస్తూ వారు ఆర్థికంగా బలపడేలా చర్యలు తీసుకుంటోంది. స్త్రీనిధి, ఉన్నతి పథకాలతో పాటుగా బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తోందని ఎమ్మెల్యే వివరించారు. అయితే స్వయం సహాయక సంఘాల మరింత అభివృద్ధి విషయంలో మెప్మా సభ్యులకు ట్యాబ్ లను పంపిణీ చేసేందుకు గతంలో కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం దానిని ఇప్పుడు అమలు చేస్తున్నదని ఆమె వెల్లడించారు. డిజిటల్ సేవలు అందుబాటులోకి తెచ్చి పనితీరుని మెరుగు పరిచేందుకు ఈ ట్యాబ్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మెప్మా మహిళలను స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లోకి తీసుకురావడమే సీఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఎమ్మెల్యే వివరించారు. డ్వాక్రా మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు వివరించారు. అన్ని రంగాలలో టెక్నాలజీ వాడకం పెరగడంతో స్వయం సహాయక సంఘాల సభ్యులకు సాంకేతికతను చేరువ చేసేందుకు ట్యాబ్‌లను ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా వెలుగులు నింపుతున్న తల్లికి వందనం

## తల్లుల కళ్లలో ఆనందం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుంకర పావని



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్:** గత వైసిపి పాలనలో కుదేలైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా ప్రణాళిక బద్ధంగా నెరవేర్చుకుంటూ వస్తుందని తల్లికి వందనం పథకం అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం గ్రాండ్ సక్సెస్ సాధించిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి సుంకర పావని అన్నారు.ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబా బుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,అదేవిధంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు దక్కుతుందని ఆమె అన్నారు. వంద రోజులు పూర్తిగా శ్రమించి రాష్ట్రంలోని పాఠశాలల రికార్డులు పరిశీలించి ఈ పథకాన్ని వ్యూహాత్మకంగా అమలు చేసిన లోకేష్ బాబుకు ఈ ఘనత దక్కుతుందని ,తల్లికి వందనం పథకం అమలుతో రాష్ట్రంలోని ప్రతి తల్లుల మోముల్లో ఆనందం వెల్లివిరిసిందని అన్నారు. ఒక కుటుంబం నుండి ఎంతమంది పాఠశాలకు వెళ్లిన ఒక్కొక్కరికి 15,000 చొప్పున నేరుగా తల్లుల ఖాతాల్లో డబ్బు జమ అవడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుందని ,ప్రతిపక్షాలు విమర్శించడానికి తావు లేకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించిన యువ నేత నారా లోకేష్ బాబుకు ఈ సందర్భంగా ఆమె అభినందనలు తెలియజేశారు. కొన్ని ఖాతాలలో డబ్బు జమ కాకపోతే తల్లుల ఖాతాలు యాక్టివేషన్ లో లేనట్లేనని దానిని తిరిగి యాక్టివ్ చేసుకొని పది రోజుల్లో తిరిగి అప్లై చేసినట్లయితే నేరుగా ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని లోకేష్ ప్రకటించడం ప్రశంసనీయమని అన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు. ఈ పథకం ద్వారా సుమారు67,27,164 మంది విద్యార్థులకు లబ్ది చేకూరుతుందని ఇక పిల్లల విద్యకు సంబంధించిన బాధ్యత తల్లులకు లేకుండా ప్రభుత్వమే ఆ బాధ్యత తీసుకుంటుందని ,ప్రతీ ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి పిల్లలకు విద్యను అందించడం ద్వారా మంచి భవిష్యత్తును ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేసారు .

# కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్‌కు 681 ఫిర్యాదు





**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలకు సంతృప్తికరమైన పరిష్కారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ.త్రినాథ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పెద్దిరాజు డీపీవో పీ.రవికుమార్ ఇతర అధికారులతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం 681 అర్జీలు అందాయి.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారునికి సంతృప్తికరమైన పరిష్కారం అందివ్వాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రీ ఓపెన్ అయ్యే దరఖాస్తుల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను (మీకోసం.ఏపీ.జివోవి.ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ కు 71 ఫిర్యాదులు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ జి. బిందు మాదవ్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి అని అన్నారు. సోమవారం జరిగిన కార్యక్రమమునకు 71 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ ప్రిన్సిపాల్‌గా అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఎస్. అంజలి



**ఆంధ్రప్రదేశ్,విశ్వం వాయిస్ న్యూస్:** సోమవారం బాధ్య తలు స్వీకరించిన సందర్భంగా అంజలి, ప్రిన్సిపాల్ మాట్లా డుతూ రైతులకు మేలు జరిగే విధంగా ఆక్వా ల్యాబులను నిర్వహించి పిసిఆర్ పరీక్షలు, మేత నాణ్యత పరీక్షలు, నీటి నాణ్యత పరీక్షలు, మైక్రో బయాలజీ పరీక్షలు మొదలైన సేవలు రైతులకు మరింత దగ్గరగా తీసుకుని వెళ్ళటకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మొబైల్ ల్యాబ్ సేవలు రైతుల చెరువులు వద్దకు అందించడం జరుగుతుందని చెప్పారు.మన రైతులు ఉత్పత్తి చేసిన రొయ్యలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేటట్లు ఎల్సి ఎం ఎస్, జి సి ఎం ఎస్ ల్యాబ్ల్ ద్వారా పటిష్టమైన చర్యలు తీసుకొనుట జరుగుతుందని, నిషేధించిన యాంటీబయోటెక్స్ లేని రొయ్యల ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయుట జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆక్వారైతులందరూ ప్రభుత్వ ల్యాబ్ సర్వీసులు పూర్తిగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బోటు డ్రైవర్లకు సంబంధించిన శిక్షణా కార్యక్రమం అనగా ఇంజన్ రిపేరు నిర్వహణ, బోటు నడుపుట,నావిగేషన్ సీమాన్ షిప్, వలల తయారీ రిపేరు, సముద్రంలో చేపల వేట మొదలగు అంశాలపై ఒక సంవత్సరం పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 30% జి వి ఏ లక్ష్యాలు సాధించుటలో క్షేత్రస్థాయి సిబ్బందికి కెపాసిటీ బిల్డింగ్ చేయుట ద్వారా తమ ఇన్స్టిట్యూట్ పాత్ర ఉంటుందని తెలియజేశారు.





# పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ రాజాసాబ్ టీజర్ రిలీజ్

## - నగర అధ్యక్షుడు వై దేవిప్రసాద్ కేక్ కటింగ్‌తో సంబరాలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన రాజాసాబ్ టీజర్ విడుదల సందర్భంగా రాజమండ్రి ప్రభాస్ ఫ్యాన్స్ సిటీ ప్రెసిడెంట్ వై.దేవి ప్రసాద్ ఆధ్వర్యంలో అనుశ్రీ సినిమాస్ థియేటర్ వద్ద ప్రభాస్ ఫ్యాన్స్ అధిక సంఖ్యలో పాల్గొని టీజర్ తిలకించారు.అనంతరం వై.దేవి ప్రసాద్, బొర్రా చిన్ని, థియేటర్ యాజమాన్యం, థియేటర్ జిల్లా మేనేజర్ హరిబాబు, మేనేజర్ కాద రాజేష్ సమక్షంలో కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసారు. అనంతరం సినిమా డిస్ట్రిబ్యూటర్లకు ప్రభాస్ ఫ్యాన్స్ కు ప్రేక్షకులు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు రెల్లిపేట నాని, మధు, పవన్, మహేష్, విక్రమ్, యేసు, చందు, శ్రీను, ఫణీంద్ర, దుర్గాప్రసాద్, నాని, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫాన్స్ మాట్లాడుతూ రాజమండ్రిలో టీజర్ విడుదల కార్యక్రమం జరగడంతో ఫాన్స్




అందరూ ఉత్సహంగా పాల్గొని చూశామని ఆనందం వ్యక్తంచేసారు. ట్రైలర్ చూస్తేనే పిచ్చెక్కి పోతోందని, టీజర్ చూసిన ప్రతి ఒక్కరూ ఇక సినిమా ఎలా ఉంటుందోనని ఆతృతగా ఎదురుచూస్తున్నారని అన్నారు. గత రికార్డులను , అన్ని సినిమాల రికార్డులను రాజా సాబ్ బద్దలు కొడుతుందని ధీమా వ్యక్తంచేసారు. ప్రభాస్ ఫాన్స్ కి నిజంగా ఈ సినిమా ఓ పండగేనని అన్నారు. సినిమా ఫీల్డ్ ని పాన్ ఇండియా స్థాయికి తీసుకెళ్లడమే కాకుండా ఎక్కడ ఉపద్రవం వచ్చినా, వరదలు వచ్చినా నేనున్నానంటూ ముందుకొచ్చి భారీ విరాళం ఇచ్చి మొట్టమొదట ఆదుకుంటున్న హీరో ప్రభాస్ రాజేనని, ఆయన అభిమానులుగా చాలా ఆనంద పడుతున్నామని అన్నారు. సేవా కార్యక్రమాల్లో, మంచి విషయాల్లో ప్రభాస్ ఫాన్స్ గా ఎప్పుడూ ముందుంటామని అన్నారు. మనసున్న మహారాజు ప్రభాస్ అని పేర్కొన్నారు. ఏ కేరక్టర్ వేసినా పండించడంలో ప్రభాస్ తిరుగులేనిక్ హీరోగా నిరూపించుకున్నారని అన్నారు.జై రెబల్ స్టార్ ,జై జై రెబెల్ స్టార్ అంటూ నినదించారు.

## అంతర్జాతీయ నేరస్తుడు కాళ్ల నరేష్‌ను పట్టుకున్న పోలీసులు







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ పరిధిలో నివాసం ఉంటు అనేక రాష్ట్రాల్లో ఇంటి నేరాలు , గంజాయి అక్రమ రవాణా కరుడు కట్టిన అంతర్ జాతీయ నేరగాడుగా పేరు గాంచిన “ కాళ్ల నరేష్ “ అత్యంత చాక చక్యంగా ఉన్నత అధికారుల సూచనలు మేరకు హెడ్ కానిస్టేబుల్ యేరిచర్ల ఉదయ్ భాస్కర్ , కానిస్టేబుల్ ఎస్. ఆర్. డి. వి. ప్రసాద్ సహాసోపేతగా పట్టుకున్నారు. ఈ అంతర్ జాతీయ నేరగాడు కాళ్ల నరేష్ పై పలు రాష్ట్రాల్లో సుమారు 90 కేసులు పై భడి వున్నాయి. ఈ నేరగాడిని పట్టుకోవ టానికి ఇప్పటికే కర్ణాటక, ఇతర కొన్ని రాష్ట్రాల్లో ఆ రాష్ట్ర పోలీస్ లు పట్టుకోవటానికి అవిశ్రాంతంగా తిరుగుతున్నారు. కాళ్ల నరేష్ మోస్ట్ వాంటెడ్ నేరగాడిగా పేరుగాంచి అనేక ప్రాంతాల పోలీస్ లను ముప్పు తిప్పలు పెడుతున్నాడు . కాళ్ళ నరేష్ ను కోరుకొండ పోలీస్ లు పట్టుకోవటంలో పోలీసులు ప్రతిష్ట ఇతర రాష్ట్రాలకు వ్యాపించింది . కోరుకొండ పోలీస్ సర్కిల్ హెడ్ కానిస్టేబుల్ ఉదయ్ భాస్కర్ నేరస్తులకు సింహ స్వప్నంగా మారారు.వీరిని నేరాల కట్టడిలో ఎంతగానో ప్రోత్సహిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఎస్ పి , నార్త్ జోన్ డి ఎస్ పి, కోరుకొండ సి ఐ, ఎస్ ఐ లను కోరుకొండ మండల ప్రజలు కితాబులతో ముంచేత్తుతున్నారు.హెడ్ కానిస్టేబుల్ ఉదయ్ బాస్కర్ , కానిస్టేబుల్ ప్రసాద్ లు పోలీస్ యూనిఫామ్ ప్రతిష్టలను పెంచటంలో అవిశ్రాంతంగా కృషి చేస్తున్నందుకు మా సంస్థ తరుపున ప్రత్యేక అభినందనలను తెలియచేస్తున్నాము..

## రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామికి ఘన సన్మానం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో టైలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను, ఇబ్బందులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి హామీ ఇచ్చారు.ఫెడరేషన్ చైర్మన్ గా నియమితులైన ఆకాశపు స్వామికి రాజమండ్రిలో తూర్పుగోదావరిజిల్లా టైలర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. అధ్యక్షుడు పి.వెంకటరావు (మణి టైలర్స్), రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.బాలు(బాలు టైలర్స్) జిల్లా ఫెడరేషన్ సభ్యులు ఈ ఆత్మీయ సత్కార కార్యక్రమానికి సారధ్యంవహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి మాట్లాడుతూ టైలర్లు తమ సమస్యలను వాట్సాప్ గ్రూపుల్లో పెట్టకుండా నేరుగా తనకు తెలియచేయాలని కోరారు. వాట్సాప్ గ్రూపుల్లో పెట్టడంవల్ల అపోహలకు దారి తీస్తుందని ఆయన అన్నారు. టైలర్ల సమస్యల గురించి తనకు పూర్తి అవగాహన ఉందని ఆయన చెప్పారు.ఫెడరేషన్ స్థాయిలో పరిషరించాల్సినవి తమవంతుగా చేస్తామని, మిగతా సమస్యలను, ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని చైర్మన్ ఆకాశపు స్వామి చెప్పారు.తన తండ్రి ఆకాశపు కృష్ణమూర్తి తన



జీవితాన్ని టైలర్లకే అంకితం చేశారని,టైలర్లంటే ఆయనకు అంత అభిమానమని ఆకాశపు స్వామి చెప్పారు.ఈనెల 2 వ తేదీన ఫెడరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తాను టైలర్ల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో టైలర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పోసి బాబు(: తాళ్లపూడి),19 మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకంపేద విద్యార్థులకు ఒక వరం

### – జీర్ణించుకోలేక వైసిపి శ్రేణుల అసత్య ఆరోపణలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తల్లికి వందనం పథకాన్ని దిగ్విజయంగా అమలు చేశారని, తల్లికి వందనం పథకంపేద విద్యార్థులకు ఒక వరం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు.ఈ పథకం అమలు పట్ల రాష్ట్రంలో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఎన్నికలలో చెప్పినట్టుగా ఇంటిలో ఎంతమంది ఉన్నా అందరికి పథకాన్ని వర్తింప చేయడం పట్ల సంతోషం



వ్యక్తమవుతుందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా67 లక్షల మంది తల్లులు తల్లికి వందనం పథకంలో లబ్ది పొందారని,8,745 కోట్ల రూపాయలను విద్యార్థులకు మంజూరు చేశారని గన్ని చెప్పారు.గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నో వాగ్దానాలు చేసి అవి మాటలకే పరిమితం చేశారని విమర్శించారు.ఆయన హయాంలో అమలు చేసిన అమ్మ ఒడి పథకాన్ని నీరు గార్చారని,కేవలం ఇంటికి ఒకరికి మాత్రమే పథకాన్ని వర్తింప చేశారని గుర్తు చేశారు.తల్లికి వందనం పథకం మాత్రం కూటమి ప్రభుత్వం ఇంటిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నా అందరికి వర్తింప చేశారని పేర్కొన్నారు. దీనిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేక పసలేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం ఒక్కొక్క పథకాన్ని అమలు చేయడాన్ని వైసిపి శ్రేణులు చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని,దీనికి నారా లోకేష్ విసిరిన సవాల్ కు వాళ్ళు తోక ముడిచారని అన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని అన్నారు.ఆగష్టులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తారని,ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేయడం చూసి వైసిపి అడ్రస్ ఇక గల్లంతేనని ఆలోచనలోకి వచ్చి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని అన్నారు.ఇలాంటి పరిస్థితులలో నారా చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలు మరింత బలపరిచి ఆయనకు మద్దతుగా నిలవాలని గన్ని కోరారు.

## ఏజెన్సీలో తారు రోడ్లు వేయాలి - ఆదివాసీ జేపీసీ డిమాండ్.



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏజెన్సీ మారుమూల గ్రామాలకు (బిటి) తారు రోడ్లు తక్షణమే వేయ్యాలని ఆదివాసీ జేపీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి



సీతారాముల జిల్లా ఏజెన్సీ మన్నెం ప్రాంతంలోని మారుమూల గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ చిన్నపాటి వర్షానికే చెరువులా తలపిస్తున్నా యన్నారు.అలాగే వాగులు కాలువలు దాటేందుకు బ్రిడ్జిలు నిర్మించాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏజెన్సీ మారుమూల గ్రామాలకు తారు రోడ్లు కాలువలకు బ్రిడ్జిలు యుద్ద ప్రాతిపదికన పూర్తి చేసి గ్రామాలకు అంబులెన్స్ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అలాగే ఏజెన్సీ మన్నెం ప్రాంతంలోని విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

## మైదాన ప్రాంత ఉద్యోగులను ఏజెన్సీలోకి రాకుండా అడ్డుకోవాలని పిలుపు

### ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు గారు పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బదిలీలు మరియు పదొన్నతులలో ఏజెన్సీ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నామని అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో పని చేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు మరియు బదిలీలు అంటూ ఏజెన్సీ ప్రాంతంలో మైదాన ప్రాంత ఉద్యోగులను పంపించే ప్రయత్నం



జరుగుతుంది ఈ విషయాన్ని ప్రతి ఉద్యోగి గమనించి తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు, మైదాన ప్రాంత ఉద్యోగులు ఏజెన్సీకి వస్తే ఏజెన్సీ ఉద్యోగులు మైదాన ప్రాంతాలకు పోవాల్సి వస్తుందని అన్నారు, ఇప్పటికే ఏజెన్సీ వ్యాప్తంగా చాలా చోట్ల మైదాన ప్రాంత ఉద్యోగులకు జాయినింగ్ ఆర్డర్లు ఇచ్చారు అని తెలిసింది అని అన్నారు ఏలూరు జిల్లా లో మెడికల్ డిపార్ట్మెంట్ శాఖలో జరుగుతున్న బదిలీలలో ఇలాంటివి జరిగినట్లు తన దృష్టికీ వచ్చిందని అక్కడ ఏజెన్సీ ఉద్యోగులు పై అధికారులు చెప్పిన పట్టించుకోవడం లేదని అన్నారు అక్కడే కాకుండా ఏజెన్సీ వ్యాప్తంగా అన్ని రకాల డిపార్ట్మెంట్ లలో కూడా ఇలాంటివి జరిగే అవకాశం ఉందని అన్నారు కాబట్టి ఏజెన్సీ ప్రాంత ఉద్యోగులు అందరు ఐక్యమై ఇలాంటి వాటిని అడ్డుకోవాలని లేదంటే మన ప్రాంతం నుండి మనల్ని దూరం చేసి మన హక్కులను, రిజర్వేషన్ నీ తీసి వేసే పరిస్తితి వస్తుందని అన్నారు ఇప్పటికైనా ఏజెన్సీ ఉద్యోగులు అందరూ మన హక్కుల కోసం , రిజర్వేషన్ కోసం పోరాటం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు ఇలాంటి పరిస్థితులు ఎక్కడైనా జరుగుతుంటే మన ఉద్యోగులు అందరు కలిసి ఐక్యంగా ఉద్యమించి,తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు లిబిఅదేకాకుండా జూమ్ మీట్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారని ఏజెన్సీ లో సిగ్నల్ ప్రాబ్లెమ్, కరెంట్ ప్రాబ్లెమ్ వాళ్ళ ఇబ్బందులు పాడే పరిస్తితి ఉంది అధికారులు ఆలోచించి ప్రత్యేక కౌన్సిలింగ్ విధానాన్ని ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నామని అన్నారు ప్రభుత్వం వారు ఈ విషయాలపై ఒక సారి ఆలోచన చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు ,మైదాన ప్రాంత ఉద్యోగులు ఏజెన్సీ కి వస్తే వారిని వెనక్కి పంపించడానికి త్వరలో తమ అసోసియేష్ ఆధ్వర్యంలో ఉద్యమానికి సిద్ధం అవుతున్నట్లు పేర్కొన్నారు.

## పురుషోత్తపట్నంలో ఓల్టేజ్ సమస్య ఇప్పటిలో తీరేనా

**అధికారుల నిర్లక్ష్యంపైగ్రామస్తుల ఆగ్రహం**

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ సమస్యలు వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సమస్యలపై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో లోవోల్టేజీ సమస్య ప్రధానంగా వేధిస్తోంది. దీనికి తోడు, నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ స్తంభాలపై పరిమితికి మించి సర్వీసు కనెక్షన్లు వేయడం సమస్యను మరింత జఠిలం చేస్తోంది. నిబంధనల ప్రకారం ఒక సర్వీసు కనెక్షన్‌ను 30 మీటర్ల వరకు మాత్రమే వేయాల్సి ఉండగా, ఇక్కడ 100 మీటర్లకు పైగా దూరానికి, పదుల సంఖ్యలో కనెక్షన్లు ఇస్తున్నారు. కొన్ని సందర్భాల్లో మూడు, నాలుగు స్తంభాలు దాటి సర్వీసు వైర్లను లాగడంతో సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడి, గృహోపకరణాలు కాలిపోతున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. గ్రామంలోని పోలవరం నిర్వాసిత కాలనీలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడమే ఈ సమస్యకు ప్రధాన కారణమని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ అదనపు భారం వల్ల మిగిలిన గృహ ఆధారిత వినియోగదారులకు తీవ్రమైన లోవోల్టేజీ సమస్య ఏర్పడుతోందని వారు పేర్కొన్నారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి, క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను గమనించాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ కనెక్షన్లను తొలగించి, ఓవర్‌లోడ్‌ను తగ్గించి, తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని పురుషోత్తపట్నం విద్యుత్ వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

## నేడు గాదరాడలో సమస్యల పరిష్కారానికి జనవాణి- బత్తుల.

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గంలో ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు “జన వాణి” నిర్వహిస్తున్నట్లు రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. మంగళవారం మండలంలోని గాదరాడ గ్రామంలో మధ్యాహ్నం మూడు గంటలకు ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు తమ సమస్యలను వ్రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకువస్తే, సంబంధిత అధికారులతో



చర్చించి తక్షణమే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. గ్రామా లోని ప్రజలు జనవాణి ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

**– మాజీ కార్పోరేటర్ నక్కా చిట్టిబాబు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు బాగున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ మరింత ఉన్నత ప్రమాణాల కోసం కృషి చేస్తున్నారని ప్రజలంతా అర్థం చేసుకుని ప్రభుత్వ ప్రయోజనాలను పొందుతూ ప్రభుత్వ బడులలోనే పిల్లలను చేర్పించాలని నాలుగో వార్డు ఇంచార్జ్, మాజీ కార్పోరేటర్ నక్కా చిట్టిబాబు అన్నారు.సోమవారం స్థానిక రాజేంద్రనగర్ మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బాలసధనం బాలికల వసతి గృహంకు చెందిన సుమారు ఇరవై మంది విద్యార్థినులను ఈ పాఠశాల లో చేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వపు విద్యార్థి, పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగ సంఘ నాయకులు కోరుకొండ చిరంజీవి, తాళ్ళూరి బాబు రాజేంద్రప్రసాద్, బాలసధనం ఇంచార్జ్ జి రోజారాణి ప్రధానోపాధ్యాయులు జెడీఐజే డేనియల్ కు బాలికల భాధ్యతను అప్పగించారు.అనంతరం నక్కా చిట్టిబాబు చేతులమీదుగా విద్యార్థులకు పుస్తకాలు, యూనీఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కొండిశెట్టి రామకృష్ణ, గుంటముక్కల కుమార్ వేగు, గుత్తుల రమేష్, యాళ్ళ శ్రీనివాస్, అల్లంకి మణికంఠ,కర్రి మహేంద్ర వర్మ,మంగవిల్లి జగన్ లు పాఠశాల బలోపేతానికి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సలళాదేవి,ఎమ్ఎస్వీ సుబ్బలక్ష్మి,పాఠశాల సిబ్బంది కృష్ణవేణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి అభిరామ్ పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజక వర్గంలో విద్యా వైద్యానికి సంబంధించి ప్రాముఖ్యత ఇస్తూ పెందుర్తి సేవా సమితి తరుపున సహాయం అందిస్తాం అని పెందుర్తి అభిరామ్ తెలియజేశారు.రాజానగరం మండలం దివాన్ చెరువు



గ్రామానికి చెందిన వేమగిరి అబ్బులు అనారోగ్యం కారణంగా గంగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని తెలుసుకొని వారికి ధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం పెందుర్తి సేవా సమితి తరపున 10 వేలు ఆర్థిక సహాయాన్ని పెందుర్తి అభిరామ్ చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో ఖండవల్లి లక్ష్మీ ,తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ వారసత్వ సంపదతో అందరికీ ఆరోగ్యం

# ఆయుష్ వైద్యుల పర్యవేక్షణలో యోగ జిల్లా కలెక్టర్






**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 16. విశ్వం వాయిస్ న్యూస్.** సరళ యోగాసనాల అభ్యసన ద్వారా శారీరక రుగ్మతలను తొలగించుకుని సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చనని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నా రు. స్థానిక మండల పరిధిలోని వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణము నందు రాష్ట్రస్థాయి టూ రిజం డెస్టినే షన్ యోగాబ్యాసనాల కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా ఆయుష్ వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆస నంతో ప్రత్యేక ప్రయోజనా లున్నాయని, ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాము లు కావాలన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు అధికారులు, సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. దేశ వారసత్వ సంపదతో అందరికీ ఆరోగ్యం ఆశయంతో ఇంత మంచి కార్యక్రమానికి మార్గ నిర్దేశం చేయడం జరిగిం దన్నారు 45నిమిషాల సరళ యోగా సనాలతో బీపీ, మధుమేహం, ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యం వంటి సమస్య లకు చెక్ పెట్టొచ్చనన్నారు. రోజులో కొంత సమయాన్ని తప్పనిసరి గా యోగాకు కేటాయించాలనీ యోగాంధ్ర అభ్యసన కార్యక్రమాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. లక్షలాది మందికి యోగాసనాలు నేర్పించే ఉద్దేశంతో యోగా ప్రోటోకాల్ సరళ యోగాస నాల అభ్యసన కార్యక్రమా లను నిర్వహించాలని సూచించా రన్నారు. మహిళలకు,చిన్నారులకు యోగా ఔన్నత్యంపై అవగాహన కల్పించాలన్నారు. యోగ ప్రక్రియల నిర్వహణ ద్వారా శారీరక శక్తి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు దీర్ఘకాలిక నొప్పుల ను తగ్గించి,గుండె ఆరోగ్యాన్ని యోగా రక్త ప్రసరణను మెరుగుపరుస్తుం దన్నారు. కొన్ని యోగా సనా లు జీర్ణవ్యవస్థను ఉత్తేజ పరిచి జీర్ణక్రియను మెరుగు పరుస్తాయన్నారు యోగా వ్యాయామాలు. ఒత్తిడి ఆందోళన తగ్గుతాయని యోగాలోని శ్వాస వ్యాయా మాలు, ధ్యానం మనస్సును శాంతపరచడానికి ఏకాగ్రతను కల్పించి ఒత్తిడిని తగ్గిస్తాయ న్నారు. యోగా శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఒక అద్భుతమైన మార్గమ న్నారు. యోగాను ప్రతి ఒక్కరూ దినచర్యలో చేర్చుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలను పొందు తారన్నారు. శాసనసభ్యులు సత్యానందరావు మాట్లా డుతూ ప్రపంచానికి భారత దేశం అందించిన గొప్ప సంపద యోగ అని క్రమం తప్ప కుండా యోగా సాధన చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం,ప్రశాంత జీవన శైలిని పొందవచ్చునన్నారు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోడీ చొరవతో ముఖ్యమంత్రి ఆదేశాలతో యోగా ఆంధ్రా మాస ఉత్సవాలు నిర్వహిం చుకుంటున్నామన్నారు ప్రధాని మోడీ పిలుపుమేరకు యోగాంధ్ర 2025 కార్యక్ర మంలో భాగంగా మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజుల పాటు పండుగ వాతావరణంలో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వయో,లింగ వధం లేకుండా అందరూ యోగాను సాధన చేసి ఆరోగ్యాన్ని పొందాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వేల మంది ట్రైనర్లతో లక్షలాది మందికి యోగా నేర్పించే విధంగా కృషి జరుగుతోందన్నారు ఆయుష్ వైద్యులు ఓం శాంతి యోగా గురువులు ప్రదర్శించి చేయించిన యోగాసనాలు ఎంత గానో ఆకట్టుకున్నాయ న్నారు. చివరిగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వాడపల్లి నందు జల వనరుల శాఖ ఆధ్వర్యంలో సైఫాన్ వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ఓ రాజకుమారి, ఆర్డీవో టి శ్రీకర్, ఆలయ ఈవో చక్రధరరావు తాసిల్దార్ రాజేశ్వరరావు ఎంపీడీవో వెంకట రామన్, ఎంఈఓ ఆలయ సిబ్బంది ఆయుష్ వైద్యాధికారి,కే విజయ్ కుమారి, పాల్గొన్నారు.

## సీఎం ఆదేశాలను అమలు చేసిన కలెక్టర్

**అమలాపురం,, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ జూన్ 16:** స్థానిక గొల్లగూడెం కి చెందిన రాజుల పూడి ఆరుద్ర కుమార్తె సాయి లక్ష్మీ చంద్ర గతంలో జరిగిన ఆస్తి తగాదాల మూలంగా స్పైనల్ కార్డ్ (వెన్నెముక) దెబ్బతిని చక్రాల కుర్చీకే పరిమిత అయ్యారని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం దివ్యాంగులుగా మారిన సాయి లక్ష్మీ చంద్ర కు కామనగరువులో 72 గజాల స్థలానికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పట్టాను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో వాళ్ల బంధువులతో జరిగిన తగాదాలు మూలంగా దివ్యాంగు రాలుగా సాయి లక్ష్మి చంద్ర మారిందని మే 31వ తేదీన కాట్రేనికోన మండలం గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారిని తొలుతగా సాయి లక్ష్మీ చంద్ర కలవడం జరిగిం దని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు ఈ అమ్మాయికి ఉద్యోగం, ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించి ఉన్నారని ఆ మేరకు సోమవారం ఇంటి స్థలాన్ని అందించడం జరిగిందన్నారు రెవెన్యూ సిబ్బంది ఇంటి స్థల సరిహద్దులను నిర్ధా రించి అప్పగించాలని ఆదేశించారు. త్వరలో ఉద్యోగం కూడా ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగురాలు తల్లి ఆరుద్ర మాట్లాడుతూ ఆస్తి తగాదాల్లో దివ్యంగురాలుగా మారిన తమ కుమార్తె సాయి లక్ష్మి చంద్రకు రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రమాణ స్వీకారం చేసిన మూడో రోజునే రూ 5 లక్షలు పరిహారంగా అందించారని తెలిపారు. చెయ్యేరు పర్యటనలో కలిసిన తమకు ఇల్లు ఉద్యోగం ఇప్పిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఈ మేరకు జిల్లా కలెక్టర్ వారు ఇంటి స్థలాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటి స్థలం పంపిణీ కార్యక్రమంలో డి ఆర్వో రాజకుమారి, తాహసిల్దార్ అశోక్ విఆర్ఓ లు పాల్గొన్నారు.



## మనోధైర్యం,ఆత్మ నిబ్బరం మీ గమ్యం కావాలి

మీ సంకల్పానికి చేతులెత్తి మొక్కాలి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రూ.4 కోట్లతో ఉపకరణాలు

రూ.86 లక్షల కృత్రిమ ఉపకరణాల పంపిణీ చేసిన మంత్రి సుభాష్




**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగులకు అండగా ఉండి ఆదుకుంటామని, మీరు మనో ధైర్యంతో, ఆత్మ నిబ్బరంతో ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (అలింకో) ద్వారా ఏర్పాటుచేసిన కృత్రిమ ఉపకరణాలను మంత్రి సుభాష్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని సకలాంగులు మాదిరిగా సమాజంలో ఉన్నతంగా ఎదగాలని మంత్రి సుభాష్ విభిన్న ప్రతిభావం తులైన దివ్యాంగులకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో సుమారుగా రూ.86 లక్షలతో 290 మంది దివ్యాంగులకు 554 కృత్రిమ అవయవాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆలింకో భారత ప్రభుత్వంలోని సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖలోని దివ్యాంగుల సాధికారత సంక్షేమం కోసం పనిచే స్తుందన్నారు. కృత్రిమ అవయవాలు ఉపకరణాలు వాటి భాగాల లభ్యత, వినియోగం,సరఫరా పంపిణీని ప్రోత్సహిస్తుం దన్నారు. ముఖ్యంగా ఆర్థోపెడిక్,దృష్టిలోపం, వినికిడి లోపం,మేధో వైకల్యం గల వికలాంగుల ఆరోగ్య సంరక్షణ కొరకు పరికరాలు వ్యక్తిగత రక్షణ కిట్లు ఉచితంగా అందిస్తుందన్నారు. వికలాంగుల రక్షణ సిబ్బంది,ఆసుపత్రులు ఇతర సంక్షేమ సంస్థలకు చేయూతనంది స్తుందన్నారు పిల్లలు, మహిళలు,వృద్ధులు మరియు వికలాంగు లకుతగిన శిక్షణ కార్యక్ర మాలను నిర్వహిస్తుందన్నారు. గత సంవత్సరం నవంబర్ 4 వ తేదీన నియోజకవర్గ పరిధిలో ఆలింకో సంస్థ దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వికలాంగత్వ లోపాలను శాస్త్రీయ పరంగా గుర్తించి అర్హులైన వారికి కృత్రిమ అవయవాలు పంపిణీకి చర్యలు చేపట్టిందన్నారు. అదేవి ధంగా కృత్రిమ అవయవా ల పంపిణీకై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రూ. 4 కోట్లు సంస్థ కేటాయించిందని దీనిలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గానికి రూ.86 లక్షలు వెచ్చించినట్లు తెలిపారు. బ్యాటరీ ఆపరేటర్ మోటార్ సైకిల్లు 68,ట్రై సైకిళ్లు 41, వీల్ చైర్లు 62,నడక కర్రలు 30, మందికి,అత్యధిక డిజిటల్ వినికిడి యంత్రాలు బ్యాటరీలతో సహా 22 మందికి ఉచితంగా ఆయన సంస్థ తరుపున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆలింకో సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ సంజయ్ సింగ్, పి ఓ రవి శంకర్,శివాసిస్ పట్నాయక్, జిల్లా పరిషత్ సీఈవో వి వి వి ఎస్ లక్ష్మణరావు,కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం,జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,మున్సిపల్ చైర్ పర్సన్ రాదంశెట్టి శ్రీదేవి, ఎంపీపీ,ఎంపీడీవోలు పద్మజ్యోతి,రాంబాబు, శ్రీనివాస్,కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు విడతల్లో కుల-జనగణన



**ముంబై :** దేశంలో 15 ఏళ్ల తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు జన గణన జరగనుంది. రెండు దశల్లో పూర్తి కానున్న జన, కుల గణన పూర్తి చేయాలని హోం మంత్రి అమిత్ షా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం జనగణనపై గెజిట్ విడుదల చేసింది. దేశంలో రెండు విడతల్లో జనగణన జరగనుంది. జమ్ముకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్, లడఖ్‌లో.. 2026 అక్టోబర్ 1 నాటికి కుల జనగణన ముగియనుంది. మిగతా రాష్ట్రాల్లో 2027మార్చి 1నాటికి జనగణన పూర్తికానుంది. 15 ఏళ్ల తర్వాత దేశంలో జన గణన జరగనుంది. దీనికి సంబంధించింది కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. 1948 జనాభా లెక్కల చట్టం (1948లో 37)లోని సెక్షన్ 3 ద్వారా ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ జనగణన చేపట్టాలని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలో రెండు విడుతల్లో జన గణన జరగనుంది. 2026 అక్టోబర్ 1 నాటికి జమ్మూ కాశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్, లడఖ్ లో జన గణన ప్రక్రియ ముగియనుంది. మిగతా రాష్ట్రాల్లో 2027 మార్చి 1 నాటికి జన గణన పూర్తి కానుంది. జనగణనతో పాటే కులగణన సైతం కేంద్రం నిర్వహించనుంది..జన గణన ఏవిధంగా జరపాలని అన్న దానిపై ఉన్నతాధికారులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే సమీక్ష జరిపారు. జనగణన కోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పనిచేయనున్నారు. డిజిటల్ రూపంలోనే ట్యాబ్ ల ద్వారా జనాభా లెక్కల సేకరణ కొనసాగనుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటు ఉండనుంది.. జన, కుల గణనలో డేటా భద్రత కోసం కేంద్ర హోంశాఖ కఠినమైన చర్యలు తీసుకుంది.. సమాచారం సేకరణ, బదిలీ, స్టోరేజీని కోసం అత్యంత కట్టుదిట్టంగా భద్రతా చర్యలను తీసుకోనుంది హోంశాఖ..ప్రస్తుతం అధికారిక లెక్కల ప్రకారం.. భారత జనాభా 140 కోట్లు.. చైనా తరువాత అత్యంత అధిక జనాభా కలిగిన దేశంగా భారత్ ఉంది. 2011 లో చివరిసారి జన గణన జరిగింది. కోవిడ్ కారణం వల్ల 2021 లో జరగాల్సిన జన గణన వాయిదా పడింది. స్వతంత్ర భారత చరిత్రలో కుల ఆధారిత జన గణన జరగడం ఇదే తొలిసారి. ఈసారి జరిగే జన గణన వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లలో మార్పులు, మహిళా రిజర్వేషన్లు, డిలిమిటేషన్ నియోజవర్గాల పునర్విభజనకు ప్రామాణికంగా ఉండనుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టి రిజర్వేషన్లలో మార్పులు తీసుకువచ్చింది. మరి కేంద్రం చేసే జన కుల గణన దేశంలో ఎటువంటి మార్పులు తీసుకువస్తుందో వేచి చూడాలి

### 16వ జనగణన

2027 మార్చి 1వ తేదీ నాటికి రెండు దశల్లో పూర్తి కానున్న జన, కుల గణన పూర్తి చేయాలని హోం మంత్రి అమిత్ షా అధికారులను ఆదేశించారు.. జనగణన కోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పనిచేయనున్నారు. డిజిటల్ రూపంలోనే ట్యాబ్ ల ద్వారా జనాభా లెక్కల సేకరణ సాగనుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటు కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కేంద్ర హోంశాఖ కఠినమైన చర్యలు తీసుకుంటుంది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని హోంశాఖ అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు తెలిపింది. సెక్షన్ 3, జనగణన చట్టం, 1948 ప్రకారం జన-కులగణనను చేపట్టనున్నట్టు వివరించింది. మొత్తంగా 16వది. స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన ఇది. తొలి దశలో భాగంగా హిమాలయ ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లద్దాఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో జరుగుతుంది. తొలి విడత ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి జరుగుతుంది. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో రెండో దశలో 2027, మార్చి 1 నుంచి జన గణనను చేపట్టనున్నారు. ఈసారి జనాభా లెక్కలతోపాటే కుల గణనను కూడా చేపట్టనున్నారు. దేశంలో 1872 నుంచి జనగణన చేస్తున్నారు. సాధారణంగా జనగణనను పదేళ్లకోసారి నిర్వహిస్తారు. చివరిసారిగా 2011లో జనగణన చేపట్టారు. అప్పుడు కూడా రెండు విడుతల్లో ఈ ప్రక్రియ జరిగింది. ఆ ప్రకారంగా 2021లోనే జన గణనను నిర్వహించాలి. అయితే నాటి కొవిడ్ కల్లోలపరిస్థితుల కారణంగా ఈ ప్రక్రియ వాయిదా పడింది.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com